# శుభోదయం!

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 2 | సంచిక : 214 | ఎడిటర్ : వి. శ్రీనివాసరావు | పేజీలు :8 | సోమవారం 27 అక్టోబర్ 2025


## ముంచుకొస్తున్న 'మొంథా'

- 3 రోజుల పాటు భారీ వర్షాలు, ఆ జిల్లాలకు రెడ్ అలర్ట్
- తుపాను ప్రభావంతో రాష్ట్రంలో రేపటి 3 రోజుల పాటు భారీ వర్షాలు
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ హెచ్చరిక
- రాగల 12 గంటల్లో తుపానుగా మారే అవకాశం
- వచ్చే 24 గంటల్లో రాష్ట్రంలోని నెల్లూరు, చిత్తూరు, కడప జిల్లాలకు ఆకస్మిక వరదలు వచ్చే అవకాశం



**అమరావతి**

మొంథా తుపాను ప్రభావంతో రాష్ట్రంలో రేపటి నుంచి మూడు రోజుల పాటు భారీ వర్షాలు పడనున్నాయని అమరావతి వాతావరణ కేంద్రం శాస్త్రవేత్త కరుణ్ సాగర్ వెల్లడించారు. ఎల్లుండి కాకినాడ సమీపంలో తుపాను తీరం దాటే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఉత్తరాంధ్ర, దక్షిణ కోస్తా, రాయలసీమపై తుఫాను ప్రభావం అధికంగా ఉంటుందని తెలిపారు. ముఖ్యంగా తుఫాను తీరం దాటే సమయంలో సుమారు 90 నుంచి 100 కిలోమీటర్ల వేగంతో గాలులు వేస్తాయని అలలు ముందుకు వచ్చే అవకాశం ఉందన్నారు. తుపాను కారణంగా సోమవారం కాకినాడ, కోనసీమ, పశ్చిమగోదావరి, కృష్ణా, బాపట్ల, ప్రకాశం, నెల్లూరు జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసినట్లు కరుణ్ సాగర్ చెప్పారు. శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురంమన్యం, అల్లూరి, విశాఖ, అనకాపల్లి, తూర్పుగోదావరి, ఏలూరు, ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు, నంద్యాల, - మిగతా3లో




## నేడు ఈసీ ప్రెస్‌మీట్

- దేశవ్యాప్తంగా 'ఎస్ఐఆర్'పై కీలక ప్రకటన!
- తొలిదశలో భాగంగా 10-15 రాష్ట్రాల్లో 'ఎస్ఐఆర్' నిర్వహణపై ప్రకటన చేసే అవకాశం
- వచ్చే ఏడాది ఎన్నికలకు వెళ్లనున్న తమిళనాడు, పశ్చిమ బెంగాల్, కేరళ, అస్సాం, పుదుచ్చేరిలు ఈ జాబితాలో ఉన్నట్లు సమాచారం

ఏపీకి'మొంథా'ముప్పు..

## పార్టీ క్యాడర్‌ను అప్రమత్తం చేసిన వైఎస్ జగన్

మొంథా తుపాను ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలకు సిద్ధంగా ఉండాలని ఆదేశాలు

అవసరమైన సహాయ, పునరావాస చర్యల్లో పాల్గొనాలని పిలుపు



**తాడేపల్లి**

రాష్ట్రానికి మొంథా తుపాను ముప్పు ముంచుకొస్తుంది. మొంథా తుఫాను ప్రభావంతో జిల్లాలో రానున్న ఐదు రోజుల్లో భారీ నుండి అతి భారీ వర్షాలు కురవనున్నట్లు వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. ఈ క్రమంలో వైఎస్సార్‌సీపీ అధినేత,మాజీ సీఎం వైఎస్ జగన మోహన్‌రెడ్డి పార్టీ క్యాడర్‌ను అప్రమత్తం చేశారు. మొంథా తుపాను ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలకు సిద్ధంగా ఉండాలని ఆదేశాలు జారీ చేశారు. అవసరమైన సహాయ, పునరావాస చర్యల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. 28న తలపెట్టిన మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిరసన ర్యాలీలు వాయిదా వేశారు. నవంబర్ 4 న ర్యాలీలను నిర్వహించాలని పేర్కొన్నారు.



## మావోయిస్టు పార్టీకి ఎదురుదెబ్బ

- లొంగిపోయిన మరో 21 మంది మావోలు
- ఆయుధాలతో సహా లొంగిపోయిన మావోయిస్టుల్లో నాలుగు మంది డివిజన్ స్థాయి కమాండర్లు, తొమ్మిది మంది ఏరియా కమిటీ సభ్యులు



## బీహార్ ప్రచారానికి కాంగ్రెస్ సిద్ధం

- సోనియా, రాహుల్‌తో స్టార్ క్యాంపెయినర్ల జాబితా విడుదల
- బీహార్ అసెంబ్లీ ఎన్నికలకు కాంగ్రెస్ స్టార్ క్యాంపెయినర్ల జాబితా విడుదల
- తొలి దశ ప్రచారం కోసం 40 మంది అగ్రనేతలను ప్రకటించిన పార్టీ
- జాబితాలో ఖర్గే, సోనియా, రాహుల్, ప్రియాంక గాంధీ పేర్లు
- స్వతంత్ర ఎంపీ పప్పూ యాదవ్, కన్హయ్య కుమార్‌కు కూడా చోటు

## ప్రైవేట్ ట్రావెల్స్‌పై రవాణా శాఖ కొరడా

- 361 బస్సులపై కేసులు, 40 సీజ్
- కర్నూలు బస్సు ప్రమాదం నేపథ్యంలో ప్రత్యేక డ్రైవ్ చేపట్టిన రవాణా శాఖ
- ఫైర్ సేఫ్టీ పరికరాలు ఏర్పాటు చేయని బస్సులకు భారీగా జరిమానా
- 83 బస్సులపై కేసులు నమోదు.. అత్యవసర ద్వారాలు లేని 11 బస్సులపై కేసులు నమోదు
- ఆర్టీసీ బస్సులకు పెరిగిన డిమాండ్




**కర్నూలు**

కర్నూలు బస్సు ప్రమాదం నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా రెండోరోజూ ఆర్టీఏ తనిఖీలు విస్తృతం చేశారు. నిబంధనలు పాటించని ప్రైవేటు ట్రావెల్స్ బస్సులపై రవాణాశాఖ అధికారులు కొరడా ఝులిపించారు. రాష్ట్రవ్యాప్తంగా విస్తృత తనిఖీలు నిర్వహించి 361 బస్సులపై కేసులు నమోదు చేశారు. మరో 40 బస్సులను సీజ్ చేశారు. 63 బస్సుల్లో సీటింగ్ మార్పులు జరిగినట్లు గుర్తించారు. ఫైర్ సేఫ్టీ పరికరాలు ఏర్పాటు చేయని బస్సులకు భారీగా జరిమానా విధించారు. 83 బస్సులపై కేసులు నమోదు చేశారు. అత్యవసర ద్వారాలు లేని 11 బస్సులపై కేసులు నమోదు చేశారు. రక్షణ వ్యవస్థ లేని 14 బస్సులను గుర్తించారు. అనుమతి లేకుండా గూడ్స్, పార్సిళ్లను తీసుకెళ్లే 11 బస్సులపై జరిమానా విధించారు. నంద్యాల జిల్లాలో అత్యధికంగా 66, ఎన్టీఆర్ జిల్లాలో 42, పల్నాడు జిల్లాలో 36, ప్రకాశం జిల్లాలో 34, తిరుపతి జిల్లాలో 25, అన్నమయ్య జిల్లాలో 21, కర్నూలు జిల్లాలో 14, చిత్తూరు జిల్లాలో 8, ట్రావెల్స్ బస్సులపై కేసులు నమోదు అయ్యాయి. పోలీసులు, రవాణాశాఖ అధికారులు సంయుక్తంగా తిరుపతిలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులను విస్తృతంగా తనిఖీ చేసి నిబంధనలు పాటించని 13 బస్సులను సీజ్? చేశారు. ప్రయాణికుల భద్రత విషయంలో నిర్లక్ష్యాన్ని సహించబోమని, నిబంధనలు- మిగతా3లో



## స్వేచ్ఛా వాణిజ్యం బలోపేతం

- ఆసియాన్ దేశాలకు ప్రధాని మోదీ పిలుపు
- స్వేచ్ఛా విపణితో భారత్, ఆసియాన్ దేశాల ప్రజలకు ఎంతో ప్రయోజనకరం
- సుస్థిరాభివృద్ధికి భారత్-ఆసియాన్ భాగస్వామ్యమే గట్టి పునాది
- ఆసియాన్ శిఖరాగ్ర సదస్సులో వర్చువల్‌గా ప్రసంగించిన ప్రధాని



## జేడీయూలో 'రెబల్స్' ట్రబుల్

- ఇద్దరు మాజీ మంత్రులు సహా 16 మందిపై వేటు
- పార్టీకి చెందిన పలువురు నేతలు ఆయా స్థానాల్లో సొంత కూటమి అభ్యర్థులపైనే పోటీకి దిగారు.
- రెండు రోజుల వ్యవధిలో 16 మందిపై బహిష్కరణ వేటు
- ఓ సిట్టింగ్ ఎమ్మెల్యేతోపాటు ఇద్దరు మాజీ మంత్రులు ఈ జాబితాలో ఉన్నారు.

## తీర ప్రాంత ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలి

- అధికార యంత్రాంగం అప్రమత్తం: సీఎం చంద్రబాబు
- మొంథా తుపాన్ నేపథ్యంలో ప్రభుత్వం అప్రమత్తమైంది.
- "రాష్ట్రవ్యాప్తంగా 27 వేల సెల్ టవర్లను డీజిల్ జనరేటర్లతో సిద్ధం చేశాం
- విద్యుత్, టెలికాం, తాగునీటి సరఫరా వ్యవస్థకు ఎలాంటి అంతరాయం లేకుండా కొనసాగేలా చర్యలు తీసుకోవాలి
- జాతీయ రహదారులపై అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు వాహనాలు సిద్ధం చేశాం
- రాష్ట్రవ్యాప్తంగా 851 జేసీబీలు, 757 క్రేన్లు అందుబాటులో ఉంచాం



# మరో ప్రైవేటు స్లీపర్ బస్సులో మంటలు.. తప్పిన పెను ప్రమాదం

**లక్నో:** యూపీకి చెందిన ఓ ప్రైవేటు బస్సుకు పెను ప్రమాదం తప్పింది. డబుల్ డెక్కర్ ఏసీ స్లీపర్ బస్సులో మంటలు వ్యాపించినప్పటికీ డ్రైవర్ అప్రమత్తతో పెను ప్రమాదం తప్పింది. ఆదివారం(అక్టోబర్ 26వ తేదీ) ఉదయం ఆగ్రా-లక్నో ఎక్స్‌ప్రెస్ వేపై వెళుతున్న సమయంలో ఓ ఏసీ స్లీపర్ బస్సు టైర్ల కింద నుంచి మంటలు చెలరేగాయి. దీన్ని గమనించిన డ్రైవర్.. వెంటనే బస్సును ఆపేసి ప్రయాణికుల్ని కిందకు దించేశాడు. అదే సమయంలో పోలీసులకు, అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో వారు అక్కడకు చేరుకుని మంటల్ని అదుపు చేశారు. డ్రైవర్ అప్రమత్తతతో పెను ప్రమాదం తప్పినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనలో ఎవరికి ఎటువంటి ప్రాణనష్టం కానీ, గాయాల బారిన పడటం కానీ జరగలేదన్నారు. ఈ ఘటన ఢిల్లీ నుంచి లక్నో మీదుగా గోండా వస్తున్న సమయంలో జరిగినట్లు తెలిపారు. ఆ సమయంలో 39 మంది ప్రయాణికులు బస్సులో ఉన్నట్లు పోలీస్ అధికారులు వెల్లడించారు. టోల్ ప్లాజాకు 500 మీటర్ల దూరంగా ఉండగా బస్సులో మంటలు వ్యాపించినట్లు పేర్కొన్నారు. బస్సు టైర్ల కింద నుంచి మంటలు రావడంతో దాన్ని రోడ్డుపైనే నిలిపేసిన డ్రైవర్ జగత్ సింగ్ చాలా చాక్యంగా వ్యవహరించినట్లు పోలీసులు ప్రశంసించారు. ఈ ప్రమాదం కారణంగా ఎక్స్‌ప్రెస్ వేపై



చాలా సేపు ట్రాఫిక్ స్తంభించిందని, బస్సును అక్కడ నుంచి తొలగించిన తర్వాత ట్రాఫిక్ మళ్లీ యథావిధికి వచ్చినట్లు పేర్కొన్నారు పోలీసులు.

# మణిపూర్‌లో పలు ఇళ్లు దగ్ధం

## సరిహద్దు దాటి మంటలు ఆర్పిన మయన్మార్ అగ్నిమాపక సిబ్బంది

**ఇంఫాల్:** సరిహద్దు ప్రాంతంలో పలు ఇళ్లు దగ్ధమయ్యాయి. మంటలు మరింతగా వ్యాపించడంతో ఫైర్ సిబ్బందికి కష్టంగా మారింది. ఈ నేపథ్యంలో మయన్మార్ అగ్నిమాపక సిబ్బంది సరిహద్దులు దాటి వచ్చారు. మంటలు ఆర్పేందుకు సహకరించారు. భారత్, మయన్మార్ సరిహద్దు సమీపంలో ఉన్న మణిపూర్‌లోని టెంగ్నౌపాల్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. శనివారం మోరే నగరంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ముస్లిం బస్తీలో పది ఇళ్లు దగ్ధమయ్యాయి. మంటలు, పొగలు దట్టంగా వ్యాపించాయి. కాగా, మణిపూర్ రాష్ట్ర అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు, కమాండోలు, అస్సాం రైఫిల్స్ సిబ్బంది అక్కడకు చేరుకున్నారు. స్థానికులతో కలిసి మంటలు ఆర్పేందుకు ప్రయత్నించారు. అయితే మంటలు మరింతగా వ్యాపించడాన్ని మయన్మార్ అగ్నిమాపక దళం సిబ్బంది గమనించారు. అగ్నిమాపక వాహనాలతో అంతర్జాతీయ సరిహద్దు దాటి మోరే చేరుకున్నారు. దగ్ధమవుతున్న ఇళ్ల మంటలను అదుపు చేసేందుకు సహకరించారు. మరోవైపు మయన్మార్ అగ్నిమాపక సిబ్బంది సహకారాన్ని మణిపూర్ పోలీస్ అధికారి కొనియాడారు. ఆ దేశ ఫైర్ బృందాలు సకాలంలో చేరుకోకపోతే పరిస్థితి చాలా దారుణంగా ఉండేదని అన్నారు. ఇలా ఆకస్మికంగా సరిహద్దులు దాటి సహకరించడం అరుదైన సంఘటన అని పేర్కొన్నారు. అగ్ని ప్రమాద బాధితులను






సురక్షిత ప్రాంతానికి తరలించినట్లు చెప్పారు. ఈ భారీ అగ్నిప్రమాదంపై దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు. ఆస్తి నష్టాన్ని అంచనా వేస్తున్నట్లు వివరించారు. కాగా, ఇండో-మయన్మార్ ఫ్రెండ్‌షిప్ గేట్ వెంబడి ఉన్న మోరే నగరం ఇరు దేశాల మధ్య కీలకమైన వాణిజ్య కేంద్రం. అయితే కరోనా మహమ్మారి, మయన్మార్‌లో నెలకొన్న అశాంతి కారణంగా 2020 మార్చి నుంచి అక్కడ వాణిజ్య కార్యకలాపాలు నిలిచిపోయాయి.

# స్వేచ్ఛా వాణిజ్యం బలోపేతం

**కౌలాలంపూర్/న్యూఢిల్లీ:** ఇష్టారీతిగా వ్యవహరిస్తూ అన్ని దేశాలపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సుంకాల సుత్తితో మోదుతున్న వేళ ఆసియాన్ దేశాలతో బంధంపై భారత్ దృష్టి సారించింది. ఆసియాన్ దేశాలతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం బలోపేతమే లక్ష్యంగా భారత్ ముందుకెళ్తుందని ప్రధాని మోదీ ప్రకటించారు. అనిశ్చిత పరిస్థితుల్లోనూ ప్రపంచ సుస్థిరతకు, ప్రగతికి భారత్-ఆసియాన్ సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం శక్తివంతమైన పునాదిగా మారుతోందని మోదీ వ్యాఖ్యానించారు. మలేసియాలోని కౌలాలంపూర్ నగరంలో ఆదివారం ప్రా రంభమైన ఆసియాన్ శిఖరాగ్ర సదస్సులో మోదీ వర్చువల్‌గా పాల్గొని ప్రసంగించారు. ప్రపంచ శాంతిభద్రతలకు ఉగ్రవాదం పెను ముప్పుగా పరిణమించిందని, దీనిని ఎదుర్కొనేందుకు అందరం సమైక్యంగా ఉండాల్సిన అవసరం ఏర్పడిందని మోదీ అన్నారు. ఆసియాన్-ఇండియా ట్రేడ్ ఇన్ గూడ్స్ అగ్రిమెంట్(ఏఐటీఐజీఏ)ను వీలైనంత త్వరగా సమీక్షించాలని మోదీ అభిలషించారు. మోదీ ప్రసంగ వివరాలను తర్వాత భారత విదేశాంగ శాఖ ఒక ప్రకటనలో పేర్కొంది. "ఏఐటీఐజీఏ ఒప్పందం 15 ఏళ్ల క్రితం అమల్లోకి వచ్చింది. ఇప్పుడు భారత్%-%ఆసియాన్ దేశాల మధ్య ఆర్థిక సంబంధాలు బలోపేతమైతే ఇరు దేశాల ప్రజలు ఎంతో ప్రయోజనం పొందుతారు. ప్రాంతీయ సహకారం సైతం ఇనుమడిస్తుంది"అని భారత విదేశాంగ శాఖ పేర్కొంది. ఈ సందర్భంగా ఆసియాన్, భారత్‌ల ఆర్థిక ప్రగతికి బాటలువేసే కీలకమైన సుస్థిర పర్యాటకంపై ఇరువర్గాలు ఒక ప్రకటన విడుదలచేశాయి. "ఇండో%-%పసిఫిక్‌లో ఆగ్నేయాసియా దేశాల సమాఖ్య(ఆసియాన్) కూటమికి భారత్ గట్టి మద్దతు దారుగా నిలుస్తోంది. సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం (2026%-%2030) అమలు కోసం ఆసియాన్%-%భారత్



ప్లాన్ ఆఫ్ యాక్షన్‌కు మద్దతు పలుకుతున్నాం. త్వరలో రెండో ఆసియాన్%-%భారత్ రక్షణ మంత్రుల సమావేశం, రెండో ఆసియాన్%-%భారత్ నౌకావిన్యాసాలు జరుపుదాం"అని మోదీ అన్నారు.

### నాలుగో వంతు మనమే

"విశ్వమానవాళిలో నాలుగో వంతు జనాభాకు భారత్, ఆసియాన్ దేశాలే ప్రాతినిధ్యంవహిస్తున్నాయి. జనాభాను మాత్రమే కాదు మనం అత్యంత చరిత్రాత్మకమైన ఒప్పందాలు, విలువల బంధాలతో పెనవేసుకుపోయా. గ్లోబల్ సౌత్‌లో మనం కలిసి ముందడుగువేస్తున్నాం. కేవలం వాణిజ్య భాగస్వాములం కాదు సాంస్కృతిక సహచరులం. భారత్ అవలంభిస్తున్న యాక్ట్ ఈస్ట్ పాలసీకి ఆసియాన్ అనేది పునాదిరాయి. ఆసియాన్ లక్ష్యాలకు, ఇండో%-%పసిఫిక్ విషయంలో ఆసియాన్ వైఖరికి భారత్ ఎల్లవేళలా పూర్తిస్థాయిలో మద్దతు పలుకుతోంది. ఒడిదుడుకుల కాలంలోనూ భారత్-ఆసియాన్ సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం అనేది సుస్థిరాభివృద్ధిని కొనసాగించింది. ఈ బలమైన బంధమే యావత్ ప్రపంచ సుస్థిరాభివృద్ధి, ప్రగతికి కొత్త అంకురార్పణ చేస్తోంది. భారత్, ఆసియాన్ రెండూ విద్య, పర్యాటకం, శాస్త్రసాంకేతిక, ఆరోగ్య, శుద్ధ ఇంధనం, సైబర్ సెక్యూరిటీ రంగాల్లో మరింత బలమైన పరస్పర సహకారాన్ని పెంపొందించుకుంటున్నాయి. ఇకమీదట సైతం సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షించుకునేందుకు కలిసి పనిచేస్తాం. భారత, ఆసియాన్ ప్రజల మధ్య సత్సంబంధాలను పెంచుతాం. ఇందుకోసం భుజం భుజం కలిపి పనిచేసేందుకు భారత్ కట్టుబడి ఉంది. ఆసియాన్ పవర్ గ్రిడ్ కార్యక్రమం కోసం 400 నిపుణులకు పునరుత్పాదక ఇంధన రంగంలో శిక్షణనిప్పిస్తాం "అని మోదీ అన్నారు.

### సవాళ్లు ఎదురవుతున్నా..

అంతర్జాతీయంగా సవాళ్లు ఎదురవుతున్నా డిజిటల్ సమ్మిళిత వృద్ధి, ఆహార భద్రత, సరకు రవాణా గొలుసు వంటి అంశాల్లో ఆసియాన్ దేశాలు సమష్టిగా పోరాడుతూ ఆసియాన్ శిఖరాగ్ర సదస్సు ఇతివృత్తమైన 'సమ్మిళిత సుస్థిరత'భావనను శిఖరాగ్రాలపై నిలిపాయి. ఆసియాన్ దేశాల ప్రాధాన్యతలను మద్దతు పలుకుతూనే ఆసియాన్ దేశాలను ఇలాగే సమష్టిగా కలిపి ఉంచేందుకు భారత్ కృషిచేస్తుంది. ఆపత్కాలంలో ఆసియాన్ దేశాలను ఆదుకునేందుకు భారత్ సదా ఆపన్నహస్తం అందించింది. మనవతా సాయం, విపత్తు సాయం, సముద్రయాన భద్రత, సాగరసంబంధ వాణిజ్యాభివృద్ధికి భారత్ అండగా నిలబడుతుంది. 2026 ఏడాదిని 'ఆసియాన్%-%భారత్ సముద్ర సహకార సంవత్సరం'గా ప్రకటిస్తున్నాం"అని మోదీ చెప్పారు.

# రష్యా అమ్ములపొదిలో సరికొత్త అస్త్రం.. 'బూరెవెస్ట్‌నిక్' పరిధి అపరిమితం

రష్యా అమ్ములపొదిలో మరో సరికొత్త అస్త్రం వచ్చి చేరింది. అణుశక్తితో నడిచే 'బూరెవెస్ట్‌నిక్ క్షిపణిని విజయవంతంగా పరీక్షించినట్లు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ప్రకటించారు. అపరిమితమైన పరిధి కలిగిన ఈ క్షిపణి మోహరింపు కోసం అవసరమైన మౌలిక సదుపాయాలను సిద్ధం చేయాలని సాయుధ దళాలను ఆదేశించారు. కాగా రష్యా సైన్యం ఇటీవల 'అణు' విన్యాసాలు నిర్వహించింది. పుతిన్ ఆ విన్యాసాలను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా రష్యా చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్, ఇతర సైనిక కమాండర్లతో ఆయన సమావేశమై మాట్లాడారు. పరీక్షల సమయంలో 'బూరెవెస్ట్‌నిక్' క్రూయిజ్ క్షిపణి 15 గంటలపాటు గాల్లోనే ఉందని, 14 వేల కిలోమీటర్లు ప్రయాణించిందని సైనికాధికారులు ఆయనకు తెలిపారు. అంతకుముందు సైనిక ఉన్నతాధికారులతో పుతిన్ భేటీ అయ్యారు. రష్యా సాయుధ బలగాల చీఫ్ ఆఫ్ జనరల్ స్టాఫ్ జనరల్ వాలెరీ గెరాసిమోవ్ నేతృత్వంలోని కమాండర్లతో సంభాషించారు. సుమారు 10 వేల మందికిపైగా ఉక్రెయిన్ సైనికులను తాము చుట్టుముట్టామని గెరాసిమోవ్ తెలిపారు. 31 బెటాలియన్లతో కూడిన ఉక్రెయిన్ సాయుధ దళాల బృందాన్ని తాము అడ్డుకున్నామని చెప్పారు.



## మావోయిస్టు పార్టీకి ఎదురుదెబ్బ..



రాయ్‌పూర్: మావోయిస్టు పార్టీకి మరో ఎదురుదెబ్బ. ఆదివారం మరో 21 మంది మావోలు పోలీసుల ఎదుట లొంగిపోయారు. బస్తర్ రేంజ్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. లొంగిపోయిన మావోయిస్టులు కేశ్‌కాల్ డివిజన్ కుమారి, కిస్కోడా ఏరియా కమిటీ మావోయిస్టులని.. లొంగిపోయిన వారిలో కేశ్‌కాల్ డివిజన్ కమిటీ కార్యదర్శి ముకేష్, మావోయిస్టులు కుయెమారి/కిస్కోడో ఏరియా కమిటీ, కేశ్కల్ డివిజన్ (నార్త్ సబ్ జోనల్ బ్యూరో)కు చెందినవారు. వీరిలో డివిజన్ కమిటీ కార్యదర్శి ముకేశ్ ఉన్నారు. ఆయుధాలతో సహా లొంగిపోయిన మావోయిస్టుల్లో నాలుగు మంది డివిజన్ స్థాయి కమాండర్లు, తొమ్మిది మంది ఏరియా కమిటీ సభ్యులు ,ఎనిమిది మంది పార్టీ సభ్యులుగా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఇక 21 మంది మావోయిస్టుల్లో 13 మంది మహిళలు, ఎనిమిది మంది పురుషులున్నారు. లొంగిపోయిన మావోయిస్టులు మూడు ఏకే-47 రైఫిళ్లు,నాలుగు ఎస్‌ఎల్‌ఆర్‌లు, రెండు ఇన్సాస్ రైఫిళ్లు, ఆరోనంబర్ 303 రైఫిళ్లు, రెండు సింగిల్ షాట్ రైఫిళ్లు, ఒక బీజీఎల్ ఆయుధాన్ని సరెండర్ చేసినట్లు బస్తర్‌రేంజ్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ పీ సుందర్‌రాజ్ వెల్లడించారు.

## నేడు ఈసీ ప్రెస్‌మీట్..

బిహార్ తరహాలోనే దేశవ్యాప్తంగా ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణకు ఎన్నికల సంఘం సిద్ధమైంది. ఈ నెల 27న సాయంత్రం 4.45 గంటలకు మీడియా సమావేశం నిర్వహించనున్నట్లు వెల్లడించింది. తొలిదశలో భాగంగా 10-15 రాష్ట్రాల్లో 'ఎస్‌ఐఆర్' నిర్వహణపై సోమవారం ప్రకటన చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం. వచ్చే ఏడాది ఎన్నికలకు వెళ్లనున్న తమిళనాడు, పశ్చిమ బెంగాల్, కేరళ, అస్సాం, పుదుచ్చేరిలు ఈ జాబితాలో ఉన్నట్లు తెలుస్తోంది. 'ఎస్‌ఐఆర్' కార్యక్రమానికి రాష్ట్రాల సీఈవోలు సన్నద్ధం కావాలని కేంద్ర ఎన్నికల సంఘం ఇటీవల ఆదేశించిన విషయం తెలిసిందే. దిల్లీలో నిర్వహించిన సీఈవోల సమావేశంలో ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్‌కుమార్ ఈ మేరకు సూచనలు జారీ చేశారు. 'ఎస్‌ఐఆర్'పై అనుమానాలను నివృత్తి చేశారు. అస్సాం, తమిళనాడు, పుదుచ్చేరి, కేరళ, పశ్చిమ బెంగాల్‌లలో పరిస్థితులను తెలుసుకున్నారు. దేశంలోని చాలావరకు రాష్ట్రాలు 2002-04 మధ్యకాలంలో ఓటరు జాబితాల సమగ్ర సవరణ చేపట్టాయి. నకిలీ ఓటర్లను తొలగించడంతోపాటు ఓటరు జాబితాల సమగ్రతను కాపాడటమే లక్ష్యంగా ఈ చర్యలు ప్రారంభించినట్లు ఈసీ చెబుతోంది. బిహార్‌లో ఎన్నికలకు ముందు ఈ ప్రక్రియ నిర్వహించడంపై ప్రతిపక్షాలు మండిపడ్డాయి. అయితే.. బిహార్‌లో ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ చేపట్టే రాజ్యాంగబద్ధమైన అధికారం ఎన్నికల సంఘానికి ఉందని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. అర్హులైన ఏ ఒక్కరూ ఓటు హక్కు కోల్పోకుండా చూసుకోవాలని సూచించింది.

## బీహార్ ప్రచారానికి కాంగ్రెస్ సిద్ధం



బీహార్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యక్రమాలను ముమ్మరం చేసింది. తొలి దశ ఎన్నికల కోసం 40 మంది స్టార్ క్యాంపెయినర్లతో కూడిన జాబితాను ఆదివారం విడుదల చేసింది. ఈ జాబితాలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రాలకు చోటు కల్పించింది. పార్టీ తరఫున ప్రచారం చేయనున్న ప్రముఖులలో కన్హయ్య కుమార్, స్వతంత్ర ఎంపీ పప్పూ యాదవ్ (రాజేష్ రంజన్) కూడా ఉన్నారు. వీరితో పాటు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శులు కేసీ వేణుగోపాల్, భూపేష్ బఘేల్, సచిన్ పైలట్, రణ్‌దీప్ సుర్జేవాలా, సయ్యద్ నసీర్ హుస్సేన్ వంటి కీలక నేతలు బిహార్‌లో ప్రచారం నిర్వహించనున్నారు. రాజస్థాన్ మాజీ సీఎం అశోక్ గెహ్లాట్, హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ సుఖు, దిగ్విజయ్ సింగ్, అధిర్ రంజన్ చౌదరి, మీరా కుమార్, తారిఖ్ అన్వర్ కూడా ఈ జాబితాలో ఉన్నారు. బీహార్ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి కృష్ణ అల్లవారపు, పీసీసీ అధ్యక్షుడు రాజేష్ రామ్, సీనియర్ నేతలు గౌరవ్ గొగోయ్, మహమ్మద్ జావేద్, అఖిలేశ్ ప్రసాద్ సింగ్ వంటి స్థానిక నేతలకు కూడా ప్రచార బాధ్యతలు అప్పగించారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికలు నవంబర్ 6, 11 తేదీల్లో రెండు దశల్లో జరగనుండగా, నవంబర్ 14న ఓట్ల లెక్కింపు చేపడతారు. ఆర్జేడీ, కాంగ్రెస్, వామపక్షాలు భాగస్వాములుగా ఉన్న 'ఇండియా' కూటమి, తమ ముఖ్యమంత్రి అభ్యర్థిగా ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్‌ను ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే.

## జేడీయూలో 'రెబల్స్' ట్రబుల్



బిహార్ అసెంబ్లీ ఎన్నికల వేళ అధికార జేడీయూకు రెబల్స్ వ్యవహారం తలనొప్పిగా మారింది. పార్టీకి చెందిన పలువురు నేతలు ఆయా స్థానాల్లో సొంత కూటమి అభ్యర్థులపైనే పోటీకి దిగారు. దీంతో ఈ వ్యవహారాన్ని తీవ్రంగా పరిగణించిన అధిష్ఠానం.. రెండు రోజుల వ్యవధిలో 16 మందిపై బహిష్కరణ వేటు వేసింది. ఓ సిట్టింగ్ ఎమ్మెల్యేతోపాటు ఇద్దరు మాజీ మంత్రులు ఈ జాబితాలో ఉన్నారు. భాగల్‌పుర్ జిల్లా గోపాల్‌పుర్ సిట్టింగ్ ఎమ్మెల్యే నరేంద్ర నీరజ్ ఎలియాస్ గోపాల్ మండల్ ఆ స్థానం వరుసగా నాలుగుసార్లు గెలిచారు. అయితే.. ఈసారి పార్టీ తనకు టికెట్ ఇచ్చే అవకాశం లేదని తెలుసుకున్న ఆయన ఇటీవల పట్నాలోని సీఎం నీతీశ్ కుమార్ నివాసం ఎదుట ధర్నాకు దిగారు. చివరకు నిరాశే ఎదురుకావడంతో.. స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగారు. మాజీ మంత్రులు శైలేశ్ కుమార్, హిమ్‌రాజ్ సింగ్ సైతం ఆయా స్థానాల నుంచి స్వతంత్రులుగా పోటీ చేస్తున్నారు. వీరితోపాటు మాజీ ఎమ్మెల్యేలు మహేశ్వర్ ప్రసాద్ యాదవ్, శ్యామ్‌బహదూర్ సింగ్, సుదర్శన్ కుమార్, మాజీ ఎమ్మెల్సీలు సంజయ్ ప్రసాద్, రణ్‌విజయ్ సింగ్, సంజీవ్ శ్యామ్ సింగ్‌లపైనా జేడీయూ చర్యలు తీసుకుంది. ఈ నేతలు పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డారని, సిద్ధాంతాలను ఉల్లంఘించారని జేడీయూకు చెందిన ఓ సీనియర్ నేత ఆరోపించారు. అధికారికంగా ప్రకటించిన అభ్యర్థులకు వ్యతిరేకంగా వారు పనిచేస్తున్నట్లు తెలిపారు. 243 అసెంబ్లీ స్థానాలు కలిగిన బిహార్‌లో ఎన్డీయే కూటమిలో భాగంగా జేడీయూ 101 స్థానాల్లో పోటీ చేస్తోంది. వచ్చే నెల 6న, 11న రెండు విడతల్లో పోలింగ్, 14న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు.

# ముంచుకొస్తున్న 'మొంథా'

-మొదటిపేజీ తరువాయి

కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ అయినట్లు చెప్పారు. కర్నూలు, అనంతపురం, సత్యసాయి జిలాలకు ఎల్లో అలర్ట్ జారీ అయినట్లు వెల్లడించారు.

: బంగాళాఖాతంలో తీవ్ర వాయుగుండం మరింత బలపడుతోంది. గడిచిన 6 గంటల్లో గంటకు 5 కి.మీ వేగంతో కదులుతోంది. విశాఖకు దక్షిణ ఆగ్నేయంగా 820 కి.మీ, కాకినాడకు ఆగ్నేయంగా 810 కి.మీ దూరంలో తీవ్ర వాయుగుండం ఉన్నట్టు విశాఖ వాతావరణ కేంద్రం అధికారులు చెబుతున్నారు. రాగల 12 గంటల్లో ఇది తుపానుగా మారే అవకాశం ఉందని ప్రకటించారు.

ఇవాళ రాత్రి నుంచి తీరం వెంబడి గాలుల తీవ్రత పెరిగింది. గంటకు 35 నుంచి 55 కి.మీ వేగంతో ఈదురు గాలులు వీస్తున్నాయి. సోమవారం గాలుల తీవ్రత 55 నుంచి 75 కి.మీ వరకు పెరుగుతుందని భావిస్తున్నారు. రాయలసీమ, కోస్తాంధ్రలోని ఒకటి రెండు ప్రాంతాల్లో భారీ వర్షాలు నమోదవుతున్నాయి. రేపు, ఎల్లుండి చాలా జిల్లాలకు ఇప్పటికే వాతావరణశాఖ రెడ్ అలర్ట్ ప్రకటించింది.

తీవ్ర వాయుగుండం తుపానుగా మారిన తర్వాత ఉత్తర వాయవ్యదిశగా పయనించి, మరింత బలపడి తీవ్ర తుపానుగా మారి పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో మచిలీపట్నం- కళింగపట్నం మధ్య కాకినాడ సమీపంలో తీరం దాటే అవకాశముందని అధికారులు అంచనా వేశారు. ఇప్పటికే రాష్ట్రంలోని అన్ని ఓడరేవుల్లో ఒకటో నెంబరు ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. విశాఖ వాతావరణ కేంద్రం, భారత వాతావరణ కేంద్రం ఇచ్చిన సమాచారంతో ఏపీ ప్రభుత్వం అప్రమత్తమైంది.

మూడు జిల్లాల్లో ఆకస్మిక వరదలు : వచ్చే 24 గంటల్లో రాష్ట్రంలోని నెల్లూరు, చిత్తూరు, కడప జిల్లాలకు ఆకస్మిక వరదలు వచ్చే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీచేసింది. ఈ మూడు జిల్లాల్లో 20 సెం.మీ.కు మించి వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని తెలిపింది. అలాగే తుపాను దృష్ట్యా పలు జిల్లాల్లో విపత్తు బృందాల మోహరించాయి. సహాయక చర్యల కోసం 9 ఎస్డీఆర్ఎఫ్, 7 ఎన్డీఆర్ఎఫ్ బృందాలు సిద్దంగా ఉన్నాయి. తుపాను దృష్ట్యా జిల్లాలకు టీఆర్-27 కింద నిధులు మంజూరు అయ్యాయి. టీఆర్-27 నిధులతో సహాయ శిబిరాలు, తాగునీరు, ఆహారం ఏర్పాట్లు చేశారు. అలాగే నిధులతో ఆరోగ్య శిబిరాల నిర్వహణ, రోడ్లు, మౌలిక



సౌకర్యాల కల్పిస్తున్నారు.

**మొంథా ముప్పుతో సన్నద్ధమైన యంత్రాంగం**

రాష్ట్రం వైపు ముంచుకొస్తున్న మొంథా తుపాను ముప్పును ఎదుర్కొనేందుకు యంత్రాంగం సన్నద్ధమైంది. సీఎం చంద్రబాబు ఆదేశంతో అప్రమత్తమైన మంత్రులు ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేసి పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేశారు. పలు జిల్లాల్లో ముందస్తు చర్యల్లో భాగంగా పాఠశాలలకు సెలవులు ప్రకటించారు. మొంథా తుపాను 28న అర్ధరాత్రి కాకినాడ సమీపంలో తీరాన్ని దాటే అవకాశం ఉందని వాతావరణశాఖ అధికారులు చెప్పినట్లు ఏపీ హోం మంత్రి అనిత తెలిపారు. దీనిపై గత నాలుగు రోజులుగా సీఎం చంద్రబాబు అప్రమత్తం చేస్తున్నారన్నారు. తుపాను నేపథ్యంలో అప్రమత్తతపై విపత్తుల నిర్వహణ శాఖ అధికారులతో ఆమె సమీక్ష నిర్వహించారు. 100కి.మీ వేగంతో గాలులు వీచే అవకాశం ఉన్న తరుణంలో అందుకు తగ్గ ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు.

**రంగంలోకి 6 ఎన్డీఆర్ఎఫ్, 13 ఎస్డీఆర్ఎఫ్ బృందాలు**

భారీ హోర్డింగ్‌లను ముందుగానే తొలగిస్తున్నట్లు చెప్పారు. మత్స్యకారులు వేటకు వెళ్లకుండా చర్యలు తీసుకున్నామన్నారు. సాధ్యమైనంత వరకు ఆస్తినష్టం తగ్గించే విధంగా చూస్తున్నామన్నారు. సాంకేతికతను వినియోగించుకుంటూ తుపాను సహాయక చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. 6 ఎన్డీఆర్ఎఫ్, 13 ఎస్డీఆర్ఎఫ్ బృందాలను సిద్ధం చేసినట్లు చెప్పారు. కోస్తా జిల్లాలన్నింటిపైనా తుపాను ప్రభావం చూపే అవకాశం ఉందని, కాకినాడ పరిధిలోని 6 మండలాలపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తున్నామని చెప్పారు. అవసరమైతే ప్రజలను తరలించేందుకు హెలికాప్టర్లను కూడా సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. కృష్ణా జిల్లాలో మొంథా తుపాను ప్రభావం ముందుగానే కనబడుతోంది. తుపాను ప్రభావంతో మచిలీపట్నం మంగినపూడి వద్ద సముద్రం అల్లకల్లోలంగా మారింది. అలలు పెద్దఎత్తున ఎగసిపడుతున్నాయి. సముద్రం ముందుకు రావడంతో తీరంలో అలజడి రేగింది. బీచ్‌లో వ్యాపార దుకాణాలను అలలు ముంచెత్తాయి. తుపాను దృష్ట్యా బీచ్‌లోకి ఎవరూ వెళ్లకుండా మెరైన్ పోలీసులు బందోబస్తు నిర్వహిస్తున్నారు. కార్తిక మాసం సందర్భంగా సముద్ర స్నానాల కోసం వస్తున్న వారిని పోలీసులు లోనికి అనుమతించడం లేదు. జిల్లావ్యాప్తంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో మండలస్థాయిలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు.

# తీర ప్రాంత ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలి

**అమరావతి:** మొంథా తుపాన్ ప్రభావం ఆంధ్రప్రదేశ్ పై ఉంటుందని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. మంత్రులు, కలెక్టర్లు, ఎస్పీలతోపాటు ఉన్నతాధికారులందరూ అన్ని శాఖల సమన్వయంతో పనిచేసేలా సన్నద్ధం చేశామని చెప్పారు. జిల్లాలకు అవసరమైన నిధులు అందుబాటులో ఉంచి.. ప్రత్యేక అధికారులను నియమించామని వివరించారు. విద్యుత్, తాగునీరు, రవాణా సేవలకు ఎటువంటి అంతరాయం కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. అలాగే వర్షం తీవ్రత, తుపాన్ ప్రభావానికి సంబంధించిన సమాచారాన్ని నేరుగా ప్రజలకు పంపడం ద్వారా ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు చేపడుతున్నామని ఆయన పేర్కొన్నారు. అధికార యంత్రాంగానికి, ప్రభుత్వానికి సహకరించాలని ఈ సందర్భంగా ప్రజలకు సీఎం చంద్రబాబు సూచించారు. తుపాన్ ప్రభావిత ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించి.. అక్కడ అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించామన్నారు. ఈ మేరకు ఎక్స్ ఖాతా వేదికగా సీఎం చంద్రబాబు మొంథా తుఫాన్ నేపథ్యంలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు. బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం మరింత బలపడి మొంథా తుఫాన్‌గా మారే అవకాశం ఉందని అమరావతిలోని వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ తుఫాన్ కాకినాడ సమీపంలో తీరం దాటే అవకాశం ఉందని తెలిపింది. ఈ తుఫాన్ ప్రభావంతో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని.. అలాగే బలమైన ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని వెల్లడించింది. తుపాన్ కారణంగా సహాయక చర్యలు చేపట్టేందుకు జిల్లాలకు ప్రత్యేక అధికారులను ఇప్పటికే ప్రభుత్వం నియమించింది. ఇక అక్టోబర్ 30వ తేదీ వరకు ప్రభుత్వ ఉద్యోగులు సెలవులను రద్దు చేసింది. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. జిల్లాల్లో కంట్రోల్ రూములు ఏర్పాటు చేశారు. తుపాన్ కారణంగా ఎవరికి ఎటువంటి సమస్య ఎదురైనా.. సహాయం కోసం కంట్రోల్ రూమ్‌లను సంప్రదించాలని ప్రజలకు



ప్రభుత్వం సూచించింది. మూడు రోజుల వరకు అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుంచి బయటకు రావద్దని తీర ప్రాంత ప్రజలను ఉన్నతాధికారులు విజ్ఞప్తి చేశారు.

**కార్తీక మాసం.. సముద్ర స్నానం..**

కార్తీక మాసం నేపథ్యంలో భక్తులు పెద్ద సంఖ్యలో సముద్ర స్నానాలు ఆచరిస్తారు. ఈ తుపాన్ ప్రభావం కారణంగా.. సముద్రంలో అలల తీవ్రత అధికంగా ఉంటుంది. దాంతో ప్రమాదం పొంచి ఉందని.. సముద్ర స్నానాలు చేయవద్దని ప్రజలకు ఉన్నతాధికారులు స్పష్టం చేశారు.

**మొంథా తుఫాన్.. కంట్రోల్ రూమ్ నెంబర్లు ఇవే**

కోస్తా జిల్లాలను మొంథా తుఫాన్ అతలాకుతలం చేయనుందని ఇప్పటికే రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ వెల్లడించింది. ఈ తుఫాన్ కారణంగా సముద్రం అల్లకల్లోలంగా మారనుందని.. మత్స్యకారులు చేపల వేటకు వెళ్ల వద్దని హెచ్చరించింది. అవసరం అయితేనే తప్ప బయటకు రావద్దని ప్రజలకు సూచించింది. అలాగే విపత్తుల నిర్వహణ సంస్థ స్టేట్ కంట్రోల్ రూమ్ నెంబర్లు 112, 1070, 1800 425 0101 ఏర్పాటు చేసినట్లు ఆ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ వెల్లడించారు. ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం.. గడిచిన 6 గంటల్లో గంటకు 5 కి. మీ వేగంతో కదులుతొందని తెలిపారు. మరో 12 గంటల్లో నైరుతి, పశ్చిమ - మధ్య బంగాళాఖాతంలో ఇది తుఫానుగా బలపడుతుందని చెప్పారు. మంగళవారం ఉదయానికి ఇది తీవ్ర తుపానుగా మారే అవకాశం ఉందని వివరించారు. ప్రస్తుతానికి చెన్నైకి 770 కి. మీ, విశాఖపట్నానికి 820 కి. మీ, కాకినాడకి 810 కి. మీ దూరంలో కేంద్రీకృతమైందని పేర్కొన్నారు. రేపు అంటే సోమవారం కాకినాడ, కోనసీమ, పశ్చిమ గోదావరి, కృష్ణా, బాపట్ల, ప్రకాశం, నెల్లూరు, శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, తూర్పు గోదావరి జిల్లాలతోపాటు ఏలూరు, ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు, నంద్యాల, కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వివరించారు. ఎల్లుండి నుంచి అంటే.. మంగళవారం శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, అల్లూరి, అనకాపల్లి, కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ, పశ్చిమ గోదావరి, ఏలూరు, ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు, బాపట్ల జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురుస్తాయని చెప్పారు. ఈ వర్ష ప్రభావంతో.. బలమైన ఈదురుగాలులు వీస్తాయని పేర్కొన్నారు. అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని.. ఇంట్లోనే సురక్షితంగా ఉండాలంటూ ప్రజలకు విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ సూచించారు.

కంట్రోల్ రూమ్ నెంబర్లు ఇవే..

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ కంట్రోల్ రూమ్ నెంబర్లు: 112, 1070, 1800 425 0101

శ్రీకాకుళం: 08942-240557

విజయనగరం: 08922-236947

విశాఖపట్నం: 0891-2590102/100

అనకాపల్లి: 089242-22888

కాకినాడ: 0884-2356801

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ: 08856-293104

పశ్చిమ గోదావరి: 08816-299181

కృష్ణ: 08672- 252572

బాపట్ల: 08643-220226

ప్రకాశం: 9849764896

శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు: 0861-2331261, 7995576699


తిరుపతి: 0877- 2236007

## 12 బ్యాంకుల ప్రధాన కార్యాలయాలకు సొంత భవనాలు

**అమరావతి :** నగరం నడిబొడ్డున కంటే.. నగర శివారులలో సువిశాల ప్రాంతంలో ఇల్లు కట్టుకునేందుకే ఎక్కువ మంది ఇష్టపడతారు. ఎందుకంటే నగరంలో కాలుష్యం.. ట్రాఫిక్ ఇబ్బందులు.. ఇతరత్రా సమస్యలు ఉంటాయి. అయితే అలాగని నగర శివారు ప్రాంతం కూడా ఎప్పటికైనా అభివృద్ధి చెందుతుంది అన్న నమ్మకం ఉంటుంది. కానీ ఇప్పటికే ఉన్న నగరం నడిబొడ్డున ఉండే సమస్యలు.. నగర శివారు ప్రాంతం అభివృద్ధి చెందినప్పుడు ఉండవు. ఎందుకంటే పక్కా ప్రణాళికతోనే మనం ఇల్లు కట్టుకుంటాం కాబట్టి. ఇప్పుడు అమరావతి పరిస్థితి అదే. ప్రపంచ నగరాల్లోనే హైదరాబాద్ కు గుర్తింపు ఉంది. కానీ ఆ నగరానికి ఆక్రమణలు, మూసీ నది ప్రక్షాళనలు వంటి సమస్యలు ఉన్నాయి. వాటికే లక్ష కోట్ల రూపాయల ఖర్చు అవుతుందని అంచనా. కానీ అదే లక్ష కోట్ల రూపాయల ఖర్చుతో అమరావతి నిర్మాణం జరుగుతోంది. అది కూడా వందేళ్ళ ముందుచూపు ప్రణాళికతో. కాదనలేని సత్యం కూడా. ప్రపంచస్థాయి ప్రమాణాలతో అమరావతి నిర్మితం అయితే భారతదేశంలో అది గుర్తింపు గల నగరంగా మిగులుతుంది అనడంలో ఎటువంటి అతిశయోక్తి కాదుఅమరావతి రాజధానిలో నవ నగరాలు నిర్మించాలన్నది ప్రభుత్వ లక్ష్యం. చంద్రబాబు ఆలోచన కూడా. అయితే ఈ విషయంలో జగన్మోహన్ రెడ్డి చంద్రబాబు లక్ష్యానికి అడ్డుపడలేదు. ఎందుకంటే మూడు రాజధానులను ప్రకటించారే కానీ.. విశాఖలో పాలన రాజధానిగా అడుగుపెట్టలేకపోయారు. ఓ 500 కోట్ల రూపాయలతో రుషికొండను గుండు కొట్టించి భారీ భవంతులు నిర్మించారు. కానీ రివర్స్ టెండరింగ్ పేరుతో అమరావతి నిర్మాణ పనులు తానే ప్రారంభించి ఉంటే అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలు వచ్చి ఉండేవి కాదు. ఎందుకంటే జగన్మోహన్ రెడ్డి ఇప్పటికీ ఒక వాదనలు వినిపిస్తున్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన నేదురుమల్లి

వెంకటగిరి నియోజకవర్గం, ఇంచార్జ్ వీసీ సుబ్బరాయుడు (శుభోదయం న్యూస్):



తిరుపతి జిల్లా కోట మండలం దొరువుకట్ట గ్రామపంచాయతీకి చెందిన వైఎస్ఆర్సిపి నాయకులురవీంద్ర రెడ్డి శ్రీమతి హేమప్రభ కుమారుడు నాగ వెంకట సాయి ప్రణీత్ కుమార్ రెడ్డి, వెంకటగిరి నియోజవర్గం వెంకటగిరి మున్సిపాలిటీ టీచర్స్ కాలనీకి చెందిన వైఎస్ఆర్సిపి నాయకులు గడ్డం గోవర్ధన్ రెడ్డి, ఉమా కుమార్తె లక్ష్మీ ప్రియ రెడ్డి వివాహ రిసెప్షన్ వేడుకలను నాయుడుపేటలోని కె. ఎం. ఆర్ కన్ వెన్షన్ సెంటర్ లో ఏర్పాటు చేశారు. ఈ రిసెప్షన్ వేడుకలలో పాల్గొని వధూవరులను ( నాగ వెంకట సాయి ప్రణీత్, లక్ష్మీ ప్రియ రెడ్డి ) ఆశీర్వదించిన .. వైయస్సార్సీపి వెంకటగిరి నియోజకవర్గ వైఎస్సార్సీపి సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి ఆయన వెంట గూడూరు, వెంకటగిరి నియోజకవర్గల నాయకులు, కార్యకర్తలు ఉన్నారు

## ప్రైవేట్ ట్రావెల్స్‌పై రవాణా శాఖ కొరడా

-మొదటిపేజీ తరువాయి

ఉల్లంఘించినవారిపై చట్టపరమైన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు. నెల్లూరు జిల్లాలో 2 బృందాలు ఏర్పడిన రవాణా అధికారులు ప్రైవేటు బస్సుల తనిఖీ చేపట్టారు. నగరంలోని అయ్యప్పగుడి, కోవూరు జాతీయ రహదారిపై తనిఖీలు చేశారు. నిబంధనలకు విరుద్ధంగా తిరుగుతున్న బస్సులను సీజ్ చేశారు. శనివారం నిర్వహించిన తనిఖీల్లో 16 బస్సులు సీజ్ చేయగా, ఆదివారం మరో 3 బస్సులను రవాణా శాఖ అధికారులు సీజ్ చేశారు.

సీటింగ్‌కు అనుమతి తీసుకొని స్లీపర్‌గా: తాడేపల్లి వద్ద రవాణా శాఖ అధికారులు నిర్వహించిన తనిఖీల్లో ప్రైవేటు ట్రావెల్స్ యజమానులు స్లీపర్ బస్సుల్లో తీసుకుంటున్న ప్రమాద నివారణ చర్యలపై ప్రత్యేక దృష్టి పెట్టారు. అత్యవసర ద్వారాలు, అగ్ని నివారణ పరికరాలు ఉన్నాయా లేదా పరిశీలించారు. పార్సిల్ సర్వీసులు అనుమతిస్తున్న బస్సులకు జరిమానా విధిస్తున్నట్లు అధికారులు వివరించారు. అగ్నిప్రమాదం జరిగితే ఎలా తప్పించుకోవాలో ప్రయాణికులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. విశాఖ మధురవాడ పరిసర ప్రాంతాల్లో రవాణాశాఖ అధికారులు, ట్రాఫిక్ పోలీసులు ప్రైవేటు బస్సులను తనిఖీలు చేశారు. సీటింగ్‌కు అనుమతి తీసుకొని స్లీపర్‌గా మార్చిన బస్సులపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు రవాణా శాఖ అధికారి బీ. రాజారావు తెలిపారు. మధురవాడ ప్రాంతంలో 4 బస్సులను సీజ్ చేసినట్లు వివరించారు. సరైన పత్రాలు లేని బస్సులకు రూ.9 లక్షల వరకు జరిమానా విధించినట్లు వెల్లడించారు.

**ఆర్టీసీ బస్సులకు పెరిగిన డిమాండ్**

మరోవైపు ప్రైవేటు ట్రావెల్స్ బస్సులపై రాష్ట్రవ్యాప్తంగా రవాణాశాఖ తనిఖీలు కొనసాగుతున్న నేపథ్యంలో పలువురు ప్రైవేట్ ట్రావెల్స్ యజమానులు బస్సులను రోడ్డెక్కించడం లేదు. రెండు రోజులుగా వందలాది ప్రైవేటు ట్రావెల్స్ బస్సులను పార్కింగ్ ప్రాంతాలకే పరిమితం చేశారు. కొన్ని ట్రావెల్స్ బస్సులు మాత్రమే నడుస్తున్నా వాటిలో ప్రయాణించేందుకు ప్రయాణికులు జంకుతున్నారు. కర్నూలు వద్ద బస్సు ప్రమాద దుర్ఘటనతో ప్రయాణికులు ప్రైవేటు వాహనాల వైపు వెళ్లడం లేదు. ఫలితంగా ఆన్‌లైన్ రిజర్వేషన్‌లో ప్రైవేటు ట్రావెల్స్ బస్సుల సీట్లన్నీ ఖాళీగా కనిపించాయి. హైదరాబాద్ సహా పలు ప్రాంతాలకు వెళ్లే ఆర్టీసీ బస్సులు రద్దీగా మారాయి. ప్రయాణికులతో విజయవాడ పండిట్ నెహ్రూ బస్టాండ్ కిటకిటలాడింది. విజయవాడ నుంచి హైదరాబాద్ వెళ్లే 200కు పైగా బస్సు సర్వీసుల్లో సీట్లన్నీ నిండిపోయాయి. దీంతో పలు ప్రాంతాలకు అదనపు సర్వీసులు ఏర్పాటు చేసినట్టు అధికారులు తెలిపారు.

## తాడోపేడోకు సిద్ధమైన చిన్ని

**విజయవాడ :** విజయవాడ పార్లమెంటు సభ్యుడికి, తిరువూరు నియోజకవర్గం టీడీపీ నేతకు అసలు ఎప్పుడూ వివాదాలే నడుస్తున్నాయి. గతంలోనూ విజయవాడ పార్లమెంటు సభ్యుడు కేశినేని నాని, అప్పటి టీడీపీ ఇన్ ఛార్జి దేవదత్ కు మధ్య పొసగలేదు. ఇప్పుడు కూడా తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస్ కు, విజయవాడ ఎంపీ కేశినేని చిన్నిల మధ్య వివాదం పీక్స్ కు చేరుకున్నాయి. ఇద్దరూ తొలిసారిగా చట్ట సభల్లో అడుగుపెట్టిన వారే. కొలికపూడి శ్రీనివాస్ అమరావతి ఉద్యమంలో రైతుల పక్షాన నిలబడి ఒక పథకం ప్రకారం సామాజికవర్గం నేతగా పాపులర్ అయి తిరువూరు టిక్కెట్ దక్కించుకున్నారు. అలాగే కేశినేని చిన్ని కూడాతన సోదరుడు కేశినేని నానితో విభేదించి టీడీపీలో కీలకంగా మారి విజయవాడ పార్లమెంటు స్థానాన్ని దక్కించుకున్నారు.అయితే గత కొన్నాళ్ల నుంచి తిరువూరులో ఎంపీ వర్సెస్ ఎమ్మెల్యేగా వార్ నడుస్తుంది. ఏ రేంజ్ లో అంటే వేర్వేరు కార్యక్రమాలను ఎవరికి వారే నిర్వహిస్తున్నారు. అయితే కొలికపూడి వరసగా తిరువూరులో వివాదాల్లో చిక్కుకోవడంతో పార్టీ నాయకత్వం అక్కడి బాధ్యతలను చక్కబెట్టే పనిని కేశినేని చిన్నికి అప్పగించింది. అప్పటి నుంచి కొలికపూడి శ్రీనివాస్ నియోజకవర్గంలో నామమాత్రంగానే మారారు. నామినేటెడ్ పదవుల నుంచి, పార్టీ పదవుల వరకూ కేశినేని చిన్ని చెప్పిన వారికే దక్కుతున్నాయి. ఇది కొలికపూడి శ్రీనివాస్ ఆగ్రహానికి కారణమయింది. అయితే నిన్న ఇద్దరూ వేర్వేరు కార్యక్రమాలకు తిరువూరులో నిర్వహించడంతో మరింత వివాదానికి దారితీసింది కొలికపూడి శ్రీనివాస్ ఏకంగా కేశినేని చిన్నిపై సంచలన ఆరోపణలు చేశారు. గత ఎన్నికల సమయంలో కేశినేని చిన్ని తన నుంచి ఐదు కోట్లు డిమాండ్ చేశారని, సీటు కావాలంటే కోట్లు ఇవ్వాల్సిందేనని షరతు పెట్టారని సోషల్ మీడియా వేదికగా కొలికపూడి శ్రీనివాస్ ఆరోపించారు. తాను ఐదుకోట్ల రూపాయలను దశల వారీగా చిన్నికి అందించినట్లు వాట్సాప్ లో బ్యాంక్ స్టేట్ మెంట్ ను కూడా బయటపెట్టారు. తాను ఎవరెవరెవరికి ఎంత ఇచ్చారో కూడా క్లియర్ గా కొలికపూడి శ్రీనివాస్ చెప్పడంతో వివాదం రచ్చ కెక్కినట్లయింది. తెలుగుదేశం పార్టీలో ఇది హాట్ టాపిక్ గా మారింది. గతంలోనే కొలికపూడి శ్రీనివాస్ అనేక వివాదాల్లో చిక్కుకున్నప్పుడు సాక్షాత్తూ చంద్రబాబు పిలిచి మందలించారన్న వార్తలొచ్చారు... కొలికపూడికి అంత ఆర్థికస్థోమత లేదని, కావాలనే బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని కేశినేని చిన్ని అంటున్నారు. కొలికపూడి శ్రీనివాస్ పై మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయానికి వచ్చిన తిరువూరు నియోజకవర్గానికి చెందిన టీడీపీ నేతలు ఆయనపై హైకమాండ్ కు ఫిర్యాదు చేశారు. క్రమశిక్షణ సంఘం ఎదుటకు కూడా కొలికపూడి శ్రీనివాస్ హాజరై వివరణ ఇచ్చారు. ఇక వివాదానికి ఫుల్ స్టాప్ పడిందనుకుంటున్న తరుణంలో తాజాగా జరిగిన రచ్చ పార్టీ ప్రతిష్టను దెబ్బతీసేలా తయారయింది. దీంతో పార్టీ నాయకత్వం నేడు పార్టీ కేంద్ర కార్యాలయానికి రావాలని కొలికపూడి శ్రీనివాస్ ను ఆదేశించింది. అయితే చంద్రబాబు ఆదేశాలతో పల్లా శ్రీనివాసరావు పార్టీ కార్యాలయానికి రావద్దని తెలిపారు. చంద్రబాబు విదేశీ పర్యటన వచ్చిన తర్వాత ఈ పంచాయతీపై స్వయంగా చంద్రబాబు దృష్టి పెట్టనున్నారు. మొత్తం మీద తేలేదేందంటే కొలికపూడి తాడోపేడో తేల్చుకోవడానికే సిద్ధమయినట్లు కనిపిస్తుంది.

## ఆ 3 జిల్లాల్లో రియల్ బూమ్

**విశాఖపట్టణం :** ఏపీలో పారిశ్రామిక రంగం కోసం ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతోంది. ఈ క్రమంలోనే పలు జాతీయ, అంతర్జాతీయ సంస్థలు మన రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నాయి. ఈ పెట్టుబడులలో ఎక్కువ భాగం ఉత్తరాంధ్ర జిల్లాలు.. అందులోనూ విశాఖ కేంద్రంగా తరలివెళ్తున్నాయి.

# బ్రహ్మం గారి మఠంలో ఎన్టీఆర్ విగ్రహ ఆవిష్కరణ ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ మరియు గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్ళా మాధవి

బద్వేల్ నియోజకవర్గం, రిపోర్టర్ శివారెడ్డి (శుభోదయం న్యూస్):

కడప జిల్లా కందిమల్లయ్యపల్లె గ్రామంలోని శ్రీ శ్రీ శ్రీ మద్విరాట్ పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామి వారి కాకతీయ కమ్మ వారి అన్నదాన సత్రం వద్ద టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షులు, మహానటుడు అన్న నందమూరి తారకరామారావు గారి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి గల్లా మాధవి, మైదుకూరు ఎమ్మెల్యే శ్రీ పుట్టా సుధాకర్ యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ....బ్రహ్మం గారి మఠం అంటేనే జ్ఞాన భూమి. బ్రహ్మం గారి కాలజ్ఞానం ప్రపంచ ప్రఖ్యాతి గాంచినది. అలాంటి పవిత్ర స్థలంలో మహానాయకుడు నందమూరి తారకరామారావు గారి విగ్రహం ప్రతిష్ఠించడం ఎంతో గౌరవప్రదమైన ఘట్టం" అని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు.ఎన్టీఆర్ గారు నటుడిగా మాత్రమే కాకుండా, మహానాయకుడిగా. ఆయన వేసిన ముద్ర చెరగని ముద్ర. ప్రతి ఒక్కరి మనసులో, గుండెల్లో చిరస్మరణీయుడిగా నిలిచిపోయారన్నారు. ఆయన స్ఫూర్తితోనే తెలుగు ప్రజలు నేటికీ ముందుకు సాగుతున్నారు," అని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు.అలాగే, "కాకతీయ అన్నదాన సత్రం శ్రీశైలంలో భక్తులకు చేస్తున్న సేవలు ఎంతో విశిష్టం. అదే స్ఫూర్తితో బ్రహ్మం గారి మఠంలో ఏర్పాటైన సత్రం భక్తజనులకు అండగా నిలుస్తోంది. ఇది ఎంతో పుణ్యకార్యం," అని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు.మా నాన్నగారు ప్రతి సంవత్సరం బ్రహ్మం గారి మఠానికి వచ్చి మాల వేసుకునేవారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఈ ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందింది. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎటు చూసినా అభివృద్ధి కనిపిస్తోంది. స్థానిక ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ లాంటి నాయకుల వల్ల ఈ



ప్రాంతం ఇంకా అభివృద్ధి చెందుతుంది," అని తెలిపారు. గుంటూరు నుంచి తనను ప్రత్యేకంగా ఆహ్వానించిన కమిటీ సభ్యులకు ఎమ్మెల్యే గళ్ళా మాధవి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# రాజంపేట టీడీపీ ఇంచార్జి జగన్ మోహన్ రాజు గారి సూచనలతో తుఫాన్ అప్రమత్తత చర్యలు

సిద్ధవటం మండల, విలేకరి జాకీర్ హుస్సేన్ (శుభోదయం న్యూస్):

రాబోవు రెండు రోజులు కడప జిల్లా మొత్తం రెడ్‌జోన్ హెచ్చరిక జారీ చేయబడిన నేపథ్యంలో, రాజంపేట టీడీపీ ఇంచార్జి శ్రీ చామర్తి జగన్ మోహన్ రాజు గారు ప్రజలకు అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా సిద్దవటం మండలం పరిధిలోని పెన్నా నది తీర ప్రాంత ప్రజలు ఈ రెండు రోజులు అత్యంత జాగ్రత్తగా ఉండాలని, చేపల వేటకు వెళ్లరాదని సూచించారు.జగన్ మోహన్ రాజు గారు ప్రజలు తమకు అవసరమైన నిత్యావసర వస్తువులు ముందుగానే సమకూర్చుకోవాలని, వాతావరణ శాఖ సూచనలు కచ్చితంగా పాటించాలని చెప్పారు.ఇంచార్జి శ్రీ జగన్ మోహన్ రాజు గారి ఆదేశాల మేరకుఈ సందర్భంగా టక్కోలు గ్రామంలో పార్లమెంట్ కార్యదర్శి నాగముని రెడ్డి గారు, సర్పంచ్ లక్ష్మి దేవి, వార్డు మెంబర్ ఓబుల్ రెడ్డి, రజని మేడం, పంచాయతీ కార్యదర్శి నాగలింగేశ్వర్ రెడ్డి లతో కలిసి గ్రామ ప్రజలకు అవగాహన



కల్పించారు. విపత్తు సమయంలో అనుసరించాల్సిన జాగ్రత్తల గురించి వారికి వివరించి, లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తం గా ఉండాలి అని , అవసరమైతే అధికారుల సహాయాన్ని పొందాలని సూచించారు. నాగముని రెడ్డి గారు ఈ సందర్భంగా మాట్లాడుతూ, "పెన్నా నది పరిసర ప్రాంతాల్లో ఉన్న ప్రతి కుటుంబం అప్రమత్తంగా ఉండాలి. టీడీపీ నాయకులు, కార్యకర్తలు ప్రజల్లోకి వెళ్లి జాగ్రత్తలు తెలియజేయాలి" అని అన్నారు.

# ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణకు శ్రీకారం

ఏలూరు జిల్లా ప్రతినిధి ప్రసాద్ (శుభోదయం న్యూస్):

ఏలూరు జిల్లా చింతలపూడి మండలం, దేశవరం గ్రామంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించిన రమేష్ రెడ్డి ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ జిల్లా అధ్యక్షులు మరియు కైకలూరు మాజీ శాసనసభ్యులు. దూలం నాగేశ్వరరావు మచిలీపట్నం పార్లమెంట్ పరిశీలకులు జెట్టి గురునాధ రావు వైస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షురాలు జానకి రెడ్డి, జడ్పీటీసీ నీరజ సుధాకర్ ఎంపీపీ రాంబాబు లింగపాలెం మండల అధ్యక్షులు శాంతారాం, సర్పంచ్ భూపతి, పాల్గొన్నారు. పేదలకు ఉచిత వైద్యం అందించాలనే లక్ష్యంతో, అలాగే పేద విద్యార్థులకు ఉచిత వైద్యవిద్య అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించిన 17 ప్రభుత్వ మెడికల్ కళాశాలలను కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరించే ప్రయత్నాలను వైయస్ఆర్ సీపీ బలంగా వ్యతిరేకిస్తోంది. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపుతో



ప్రజల ఆరోగ్యం విద్యను కాపాడే ఈ పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు, సర్పంచ్లు, ఎంపీటీసీలు, మరియు పలువురు ముఖ్య నేతలు, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గం, మండల అనుబంధ విభాగాల అధ్యక్షులు, కార్యదర్శిలు మరియు మండల కమిటీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు చింతలపూడి మండలం నుండి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు

# ఆర్యవైశ్యులంతా ఏకం కావాలి కొయ్యలగూడెంపట్టణ అధ్యక్షులు మాటూరి

ఏలూరు జిల్లా, ప్రతినిధి ప్రసాద్ (శుభోదయం న్యూస్):



ఏలూరు జిల్లా ఆర్యవైశ్యులంతా ఏకం కావాలి అని కొయ్యలగూడెం పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మాటూరి సుధీర్ పేర్కొన్నారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డ్ వద్ద ఆదివారం కార్తీక వన సమారాధన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాలు యువతులకు సాంప్రదాయ వస్త్రధారణ పోటీలు, విద్యార్థులకు ఆటల పోటీలు, నిర్వహించి, పోటీలలో గెలుపొందిన వారికి గౌరవ అతిథులుగా విచ్చేసిన పెద్దల చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. పంచాయతీ ప్రథమ సర్పంచ్ స్వర్గీయ కొల్లూరి విశ్వేశ్వరరావు కొయ్యలగూడెం పట్టణ అభివృద్ధికి కోట్లాది రూపాయల ఆస్తులను దానం చేయడంతో, ఆయనను స్మరించుకుంటూ కొద్ది నిమిషాలు మౌనం పాటించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కంభంపాటి సాయి కృష్ణ, సొలస సుధాకర్, ఉమామహేశ్వరరావు, ఆర్యవైశ్యులంతా కుటుంబాల సమేతంగా పాల్గొన్నారు.

# మొంథా తుఫాన్ పరిస్థితుల్లో ప్రజలకు అందుబాటులో ఉండాలని ఎమ్మెల్యే రోషన్ కుమార్ ఆదేశాలు

ఏలూరు జిల్లా, జంగారెడ్డిగూడెం(శుభోదయం న్యూస్):



కిషోర్ బాబు చింతలపూడి నియోజకవర్గం ఎమ్మెల్యే,మొంథా తుఫాన్ తీవ్రతపై భారత వాతావరణ పరిశోధన కేంద్రం జారీ చేస్తున్న హెచ్చరికల నేపథ్యంలో ఆదివారం సాయంత్రం బెంగళూరు నుండి ఆయన చరవాణిలో నియోజకవర్గస్థాయి, మండల స్థాయి ప్రత్యేక అధికారులతో రెవిన్యూ, పోలీస్ మరియు పంచాయతీరాజ్ శాఖ, లైన్ డిపార్ట్మెంట్స్ తో కాన్ఫరెన్స్ నిర్వహించారు.అధికారులు తమ హెడ్ క్వార్టర్స్ లో అందుబాటులో ఉండి ప్రజలకు సేవలు అందించాలని సూచించారు.త్రాగునీటి సమస్య రాకుండా విద్యుత్ శాఖ అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని, ఎమ్మెల్యే తెలియజేశారు.

# కూటమి ప్రభుత్వంపై వైఎస్ఆర్సీపీ కాపు నాయకుల విమర్శలు ఖండించిన చీదరాల మధుబాబు

ఏలూరు జిల్లా, ప్రతినిధి -ప్రసాద్ (శుభోదయం న్యూస్ ):



ఏలూరు జిల్లా:చింతలపూడి జెట్టి గురునాథం జగన్మోహన్ రెడ్డి తొత్తుల కాదు కాపు నాయకుడిలా మాట్లాడండి.జనసేన పార్టీ మండల అధ్యక్షులు చీదరాల మధుబాబు కూటమి ప్రభుత్వంపై విషం చిమ్ముతున్న వైస్సార్సీపీ కాపు నాయకులు రాబోయే రోజుల్లో కాపు ద్రోహులుగా మిగిలిపోతారు .కాపుల్ని రాజకీయంగా వాడుకోవడం మానేసి కాపుల అభివృద్ధికి కృషి చేయండి. జనసేన పార్టీని గాని పవన్ కళ్యాణ్ ని కానీ విమర్శిస్తే తగిన గుణపాఠం చెబుతాం. అని చింతలపూడి జనసేన నాయకుడు చీదరాల. మధుబాబు ఖండించారు

# ప్రమాదపు అంచున పిల్లలు ఆటలు

నెల్లూరు జిల్లా, ప్రతినిధి శ్రీనివాసులు(శుభోదయం న్యూస్):



సైదాపురం మండలంలోని చా గణం హరిజనవాడలో గ్రామ ప్రజల అవసరాలకు నిర్మించిన మంచినీటి ట్యాంకు పైకి కొందరు విద్యార్థులు ఉదయం సాయంత్ర వేళల్లో ఎక్కి ఆటలాడుకుంటున్నారు అభం శుభం తెలియని ఈ విద్యార్థులు కాలుజారి ట్యాంకులో పడ్డ రక్షించే సమయానికే ప్రాణాలకు ప్రమాదం లేదా కాలుజారి కింద పడ్డ ప్రాణాలు గాలిలో కలిసి పోవాల్సిందే గ్రామస్తులు ఎంతసేపు మొత్తుకున్నా విద్యార్థులను నిలువరించలేక పోతున్నారు అధికారులు స్పందించి పిల్లల్ని ట్యాంకు పైకి ఎక్కడానికి ఉన్న మార్గాన్ని మూసివేయాల్సిందిగా గ్రామస్తులు కోరుకుంటున్నారు.

# రాళ్లపాడు ప్రాజెక్టు ను సందర్శించిన ఎస్.పి.అజిత

లింగసముద్రం కె, సురేష్(శుభోదయం న్యూస్):



లింగసముద్రం మండలం రాళ్లపాడు ప్రాజెక్ట్, దిగువన కరేడు వద్ద గల మన్నేరు వాగు ప్రవాహాన్ని పరిశీలించిన జిల్లా యస్.పి. వి.అజిత సిబ్బందికి పలు సూచనలు చేశారు. మోంతా తుఫాన్ నేపథ్యంలో కందుకూరు పరిధిలోని లింగసముద్రం ప్రాజెక్ట్ నుండి కరేడు వరకు 23 గ్రామాలు మధ్య ప్రవహిస్తున్న మన్నేరు వాగు స్థితిగతులను స్వయంగా పరిశీలించిన, అక్కడ చుట్టుపక్కల పరిస్థితులను పరిశీలించి అధికారులకు తగిన ఆదేశాలు ఇచ్చారు.అక్టోబర్ 27 నుండి రానున్న మోంతా తుఫాన్ నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.జిల్లాకు భారీ వర్ష సూచన హెచ్చరికలకు అనుగుణంగా జిల్లా పోలీసు అధికారులు గుర్తించిన ముంపు ప్రభావిత ప్రాంతాలు మరియు సెన్సిటివ్ ప్రాంతాలలో మరింత సంసిద్ధంగా ఉండాలని జిల్లా పోలీసు యంత్రాంగానికి ఎప్పటికప్పుడు అప్రమత్తం చేశారు.వాగు పరివాహక ప్రాంతాలు, గ్రామీణ ప్రాంత పరిధిలో మరియు వంకలు, వాగులు ప్రవహించు, లోతట్టు ప్రాంతంలో నివసించు ప్రజలను అప్రమత్తం చేయాలని, ప్రధాన చెరువుల యొక్క పొర్లు కట్టలకు గండ్లు పడకుండా ముందస్తు చర్యలతో మరింత అప్రమత్తంగా ఉండాలని, తగిన సూచనలు ఇచ్చారు.తీర మండలాలలో విధులలో ఉన్న పోలీసు అధికారులు తీర ప్రాంత లోతట్టు గ్రామాలు సందర్శించి, ప్రజలను అప్రమత్తం చేసి, రాబోయే పరిస్థితులను బట్టి ప్రాణ, ఆస్థి, మూగజీవాలను కాపాడు కునేందుకు వారిని తుఫాన్ షెల్టర్స్, సురక్షిత ప్రాంతాలకు తరలింపు చర్యలు మరింత వేగవంతం చేయాలని ఆదేశించారు.భారీ వర్షాల నేపథ్యంలో పోలీసు సబ్ డివిజన్ హెడ్ క్వార్టర్స్ లో సహాయక చర్యల ప్రత్యేక బృందాలను సిద్ధంగా ఉన్నాయని, పరిస్థితులను బట్టి సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశించిన యస్.పి. వేజెండ్ల. అనిత.రెవిన్యూ మరియు ఇతర శాఖల సమన్వయంతో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా, ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగకుండా అన్ని విధాల జాగ్రత్తలు తీసుకోవాలని యస్.పి. ఆదేశాలు జారీ చేశారు.వర్షాల దృష్ట్యా ప్రజల సహాయార్థం, సహాయక చర్యల కోసం పోలీసు సిబ్బంది 24 7 అందుబాటులో ఉండాలి. అదేవిధంగా ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని జిల్లా యస్.పి తెలిపారు. 24 7 అందుబాటులో ఉండేలా కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేయడం జరిగిందని, భారీ వర్షాలు, వరదల వలన ఏమైనా ఘటనలు తలెత్తినా, అత్యవసర పరిస్థితి వచ్చినా, సమస్యలకు గురైనా ప్రజలు, వెంటనే డయల్– 112 లేదా పోలీసు కంట్రోల్ రూమ్ నంబర్స్ 9392903413, 9440796383, 9440796370 లకు సమాచారం తెలపాలని సూచించారు.

# పులి వెంకటేష్ యాక్సిడెంట్లో మృతి చెందడం బాధాకరం గాలి బ్రదర్స్

శ్రీకాళహస్తి, రిపోర్టర్ బాబు (శుభోదయం న్యూస్):



మండలంలోని దిగువ కొనతనేరి హరిజనవాడకు చెందిన మాజీ సర్పంచ్ పులి.గంగయ్య కుమారుడు వెంకటేష్ పెళ్లిరోజు సందర్భంగా వారి సతీమణితో కలసి అత్తగారి గ్రామమైన గుత్తివారిపల్లెకు వెళ్లి వారి అత్తమామ ఆశీర్వాదం తీసుకోవాలని సాయంత్రం భార్యతో కలసి బయలుదేరడంతో యాక్సిడెంట్లో ఆర్.మల్లవరం వద్ద పులి వెంకటేష్ అక్కడికక్కడే మృతి చెందడంతో వారి భార్య అపస్మారక స్థితిలో పడిపోవడంతో అంబులెన్స్లో హాస్పిటల్ కి తరలించడం జరిగింది.విషయం తెలుసుకున్న పులి శ్రీకాంత్ వారి బంధువులు హాస్పిటల్ కి వెళ్లి పోలీసులకు సమాచారం అందివ్వడంతో పోలీసులు కేసు నమోదు చేసుకుని పోస్టుమార్టం నిర్వహించడం జరిగింది.అనంతరం భౌతిక కాయాన్ని స్వగ్రామమైన కొణతనేరి హరిజనవాడకు తరలించడం జరిగింది. వెంకటేష్ మృతి దేహానికి రాష్ట్ర కార్యదర్శి గాలి చలపతి నాయుడు, మండల మాజీ పార్టీ అధ్యక్షులు గాలి మురళి నాయుడు, మాజీ ఎంపీపీ కోవి.పోలమ్మ,పులి శ్రీకాంత్ తదితరులు పూల మాలలు వేసి నివాళులు అర్పించాన్నారు.అనంతరం ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రావిళ్ల మునిరాజా నాయుడు మాట్లాడుతూ చరవాణి ద్వారా వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. చంద్రన్న బీమా కింద ఆ కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని,చలపతి నాయుడు,గాలి మురళి నాయుడు ఎమ్మెల్యే వెంకటసుధీర్ రెడ్డితో మాట్లాడి చంద్రన్న బీమా కల్పిస్తామని భరోసా కల్పించారు.

# నైరుతి రెడ్డి జగనన్న ఆశయాలకు నిలువెత్తు రూపం

గుంతకల్, ప్రతినిధి పల్లె రామాంజనేయులు (శుభోదయం న్యూస్):

జగనన్న ఆశయాలు అద్దం పడుతూ గుంతకల్ నియోజకవర్గం లో వైసిపికి జీవనాడులు అందిస్తూ 2029 జగనన్న ముఖ్యమంత్రి పదవి అధిష్టించేంతవరకు తన యజ్ఞం పూర్తి కాదని నిరూపిస్తూ జగనన్న ఆశ సిద్ధికి ఆశయాలుకు నిలువెత్తు రూపంగా గుంతకల్ నియోజకవర్గంలో ఓ ప్రభంజనంలా అడుగడుగునా అభిమానులు గ్రామస్తుల ఆధార అభిమానులతో దూసుకుపోతున్న వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు నైరుతి రెడ్డి ఇటు అధికార కూటమి పార్టీపై నిప్పులు కక్కుతూ ప్రజా వ్యతిరేక పనులు చేస్తే సహించకుండా ఎప్పటికప్పుడు కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెబుతూ విరుద్ధమైన తన వాగ్దాటితో కూడిన ప్రభుత్వం తీరుతునులపై విమర్శలు గుప్పిస్తూ ప్రజలకు మేలు చేయండి అంటూ హి బోధ చేస్తూ నియోజకవర్గాన్ని ఒక ఊపు ఊపుతున్న లెజెండ్ లీడర్ నైరుతి రెడ్డి ప్రతిపక్షంలో ఉన్న ఆమె ఎప్పటికప్పుడు ప్రజలకు వ్యతిరేకంగా ప్రస్తుత ప్రభుత్వం ప్రజావ్యతిరేక కార్యకర్పాలు నిర్వహిస్తే వెంటనే ప్రభుత్వ తీరుపై విమర్శల గుప్పిస్తూ ముందుకు పోతున్నారు గుంతకల్ నియోజకవర్గం లో అశేష ప్రజాదరణతో గ్రామ గ్రామాన ప్రజల సుస్వాగతాలతోఆమెకు పలుకుతుండడం విశ్లేషకులను అబ్బురపరుస్తున్నది అతి తక్కువ రాజకీయ జీవితం తన తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ ప్రేరణ తన తండ్రి అంటూ జగనన్న 2029లో మళ్లీ ముఖ్యమంత్రి కావాలని అందుకు ఇప్పటికే అధికార పార్టీ తీరుతున్నలపై ఎప్పటికప్పుడు విమర్శలు చేస్తూ మూడున్నర సంవత్సరాల కాలం ఎన్నికల సమయం ఉన్న ఇప్పటికే నియోజకవర్గంలో అంతులేని ప్రజాదరణతో అడుగడుగునా సుస్వాగతాలతో నైరుతి రెడ్డికి లభిస్తున్న ఆదరణ అంతా కాదు రాష్ట్రస్థాయిలో ఆమె అతిపిన్న వయసుకురాలుగా గుర్తింపు పొందారు రాజకీయాలలో కేవలం నాలుగు సంవత్సరాల అనుభవం మాత్రమే ఉన్న వైస్ చైర్పర్సన్ గా తన పదవికి న్యాయం చేశారు ఇటు జిల్లా ఉపాధ్యక్షురాలుగా జగన్మోహన్ రెడ్డి ఆమెకు పదవి ఇచ్చారు తన పదవికి న్యాయం చేస్తూ పోరాటపటముతో రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందారు కూటమి ప్రభుత్వం మెడికల్ కళాశాలలను ప్రైవేటుపరం చేస్తున్న నేపథ్యంలో కోటి సంతకాల కోసం ఆమె నియోజకవర్గాన్ని జల్లెడ పట్టారు ఎక్కడ పోయినా అశేష ప్రజాదరణ కోటి సంతకాలను సాధిస్తున్నారు రాబోయే కాలంలో జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా చేయాలని ఆమె చేస్తున్న కృషి ఆకాంక్ష కు ప్రజలు నీ రాజనాల పడుతున్నారు దటీజ్ నైరుతి రెడ్డి



# చలో ఢిల్లీ కార్యక్రమన్ని జయప్రదం చేయండి

**జాతీయ అధ్యక్షులు రవిశంకర్ రెడ్డి**

బద్వేల్ నియోజకవర్గం, రిపోర్టర్ శివారెడ్డి (శుభోదయం న్యూస్):



విభజన హామీల సాధనకై డిశంబర్ 20 తేది రేవల్యూషనరి విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న చలో ఢిల్లీ కార్యక్రమన్ని జయప్రదం చేయాలని విజయవాడ స్థానిక క్రిష్ణ లంక కార్యాలయం లో కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం జాతీయ అధ్యక్షులు రవిశంకర్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజించబడి నేటికీ 11 సంవత్సరాలు పూర్తయ్యాయని 2014 జూన్ 2న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తెలంగాణ,ఆంధ్ర ప్రదేశ్‌లుగా విభజించబడినది. ఆ రోజు నుంచి తెలంగాణ రాష్ట్రం ఉనికిలోకి వచ్చిందని విభజన కోసం భారత ప్రభుత్వం పార్లమెంటులో ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014 రెండు తెలుగు రాష్ట్రాలకు ఆ చట్టంలో అనేక హామీలు ఇచ్చింది ఆ చట్టంలో విభజిత ఆంధ్రప్రదేశ్ కు ఇచ్చిన హామీలు శతాబ్దాల కాలంగా అయిన ప్పటికీ అమలు జరగలేదు ఈ చట్టంలో పొందుపరిచిన హామీలకు అమలుకు పదేళ్ల కాలపరిస్థితి విధించగా ఆ గడువు జూన్ 2తేది 2024తో ముగిసింది. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలకై ఢిల్లీ కేంద్రంగా ఆందోళన చేయాలని చలో ఢిల్లీ కార్యక్రమాన్ని పిలుపునివ్వడం జరిగిందని తెలిపారు. విభజన చట్టంలో 13వ షెడ్యూల్లో జాతీయ విద్యా సంస్థలు ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. తిరుపతిలో ఐఐటి విశాఖపట్నంలో ఐఐఎం అనంతపురంలో సెంట్రల్ యూనివర్సిటీ విజయనగరంలో గిరిజన యూనివర్సిటీ తాడేపల్లిగూడెంలో ఎన్ఐటి మంగళగిరిలో ఎయిమ్స్ గుంటూరులో వ్యవసాయ విశ్వవిద్యాలయం విశాఖపట్నంలో పెట్రోలియం యూనివర్సిటీ ప్రసపాదించి కొన్ని ప్రారంభించారు ఈ 11జాతీయ విద్యా సంస్థలు ఇప్పటికీ 15000 కోట్లు ఖర్చు చేయాలి కానీ కేవలం 3000 కోట్లు ఖర్చు చేశారు దీనితో ఈ సంస్థలు వివిధ ప్రాంతాల్లో అద్దె భవనాల్లో నడుస్తున్నాయి భవనాల నిర్మించాలన్న నిర్మాణానికి స్థల సేకరణ జరగాలన్న నిధులు అవసరము నిధులు లేక విద్యాసంస్థల్లో మౌలిక వసతు లు లోపించి విద్యార్థులు తీవ్రంగా ఎదుర్కొంటారని తెలిపారు. అలాగే అనేక ప్రాంతాలు వెనుకబడి ఉన్నాయని ప్రత్యేక హెూదా వలన పారిశ్రామిక పన్నులు రైతులు లభించి రాష్ట్రం పారిశ్రామికంగా అభివృద్ధి చెందటానికి అవకాశం ఉందని అనేకమంది భావించారు కానీ 2014 ముందు ప్రణాళిక సంఘం సిఫారసు లతో 11 రాష్ట్రాలకు ప్రత్యేక హెూదా ఇచ్చారు కానీ ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హెూదా ఇవ్వకుండా కేంద్ర ప్రభుత్వం మోసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర విభజన చట్టంలో సెక్షన్ 46 ప్రకారం రాయల సీమలోని నాలుగు జిల్లాలు ఉత్తరాంధ్ర లో మూడు జిల్లాలు మొత్తం ఏడు జిల్లాలకు ఉ మ్మడి జిల్లాలను వెనుకబడిన జిల్లాలకు ప్రకటించారు వీటికి కుందేలుఖండ్ తరహా ప్యాకేజీ ఇచ్చి అభివృద్ధి చేస్తామని ఆనాటి ప్రధానమంత్రి హామీ ఇచ్చారు అంటే ఈ జిల్లాలకు సుమారుగా 24 వేల కోట్ల ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించారు కానీ ఆచరణలో మూడేళ్లపాటు వేయండి 50 కోట్లు మాత్రమే ఇచ్చారు 2015, 2016,2017 సంవత్సరంలో ఏడాదికి 350 కోట్లు ఇచ్చి అప్పటినుంచి ఇప్పటివరకు వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధిపై మర్చిపోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్ని విధాలుగా వెనుకబడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి జరగాలంటే ప్రత్యేక హెూదా ఇవ్వాల్సిందేనని అందుకు అన్ని రాజకీయ పార్టీలు వారి ఎంపీలతో పార్లమెంటులో ఆందోళన చేయాలని వారు డిమాండ్ చేశారు ప్రత్యేక హెూదా తో పాటు ఆంధ్రప్రదేశ్ కు ఇచ్చిన విభజన హామీల సాధన కోసం డిసెంబర్ 20 జరిగే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలని పిలుపు ను ఇచ్చారు ఈ కార్యక్రమం రాష్ట్ర ఉపాధ్యక్షులు బాసిరెడ్డి రఘురామిరెడ్డి, రాష్ట్ర సహాయ కార్యదర్శి శాంతి, నరేంద్ర రెడ్డి జిల్లా అధ్యక్షులు శ్రీకాంత్ నాయుడు, విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు సూర్యనారాయణ, తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షులు నూకరాజు పాల్గొన్నారు.....

## మోంత తుఫాన్ ప్రభావం ఏలూరు జిల్లా అధికారులు అప్రమత్తంగా ఉండాలని మంత్రి కొలుసు పార్థసారథి ఆదేశాలు

ఏలూరు జిల్లా, ప్రతినిధి ప్రసాద్ (శుభోదయం న్యూస్):



మోంత తుఫాన్ కారణంగా రానున్న మూడు రోజుల్లో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ఏలూరు జిల్లా అధికారులతో వర్చువల్ సమావేశం నిర్వహించారు. జిల్లాలో ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడంపై దృష్టి పెట్టాలని, త్రాగునీరు, విద్యుత్, పారిశుధ్యం సమస్యలు తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పని చేసి సహాయ చర్యలను సకాలంలో చేపట్టాలని మంత్రి పార్థసారధి తెలిపారు.

## నల్లదిబ్బ రోడ్డు పనులకు త్వరలో మోక్షం

**రోడ్డు పరిస్థితిని పరిశీలించిన ఎంపీ.**

ఏలూరు జిల్లా, ప్రతినిధి ప్రసాద్(శుభోదయం న్యూస్):



ఏలూరు పట్టణంలో ఆధ్వానంగా మారిన నల్లదిబ్బ- సాయినగర్ రోడ్డును త్వరలోనే బీటీ రోడ్డుగా నిర్మించేందుకు చర్యలు తీసుకుంటామని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ హామీ ఇచ్చారు. ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణ(చంటి)తో కలిసి శనివారం సాయంత్రం స్థానిక వన్ టౌన్ 1 2 డివిజన్లో పరిధిలో నల్లదిబ్బ రోడ్డు మరియు సాయి నగర్ ఏరియాలోని రోడ్లను పరిశీలిం చిన ఏలూరు పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ కుమార్. ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి తో కలిసి ఎంపీ ఈ రోడ్డుని పూర్తిగా పరిశీలించారు. కిలోమీటర్ పైగా నడుచుకుంటూ వెళ్లి రోడ్డు పరిస్థితిని పూర్తిగా పరిశీలించిన ఎంపీ, 50 లక్షల అంచనా వ్యయంతో బీటీ రోడ్డు పనులకు ప్రతిపాదనలు కూడా తయారు చేశామని, త్వరలోనే రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్ఆర్టీసీ విజయవాడ జోన్ 2 చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు,ఇడా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, కో ఆప్షన్ సభ్యులు ఎస్ ఎం ఆర్ పెదబాబు, అగ్రికల్చర్ కోపరేటివ్ సొసైటీ బ్యాంక్ చైర్మన్ అమరావతి అశోక్, టిడిపి నాయకులు బొద్దాని శ్రీనివాస్, కార్పొరేటర్ జున్నూరి కనక నరసింహారావు, డివిజన్ ఇంచార్జ్ లు తీయాల రవి ప్రసాద్, ఇతర స్థానిక నేతలు పాల్గొన్నారు.

ఇట్లు

ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ గారి కార్యాలయం,

ఏలూరు. ?ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులందరూ కవర్ చేయవలసిందిగా కోరుచున్నాము.

## ఘనంగా జితేంద్ర గౌడ్ జన్మదిన వేడుకలు

గుంతకల్లు, ప్రతినిధి పల్లె రామాంజనేయులు(శుభోదయం న్యూస్):




తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జితేంద్ర గౌడ్ జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి వీలాదిమంది అభిమానులు కార్యకర్తలు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు కేకు కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా జితేంద్ర గౌడ్ ను పూలమాలలతో ముంచెత్తారు తన పుట్టినరోజు వేడుకకు విచ్చేసిన వేలాదిమంది అభిమానులు కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు

## వైసీపీ జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శిగా కోటపాటి పెంచలయ్య నియామకం

సిద్ధవటం మండల, విలేకరి జాకీర్ హుస్సేన్(శుభోదయం న్యూస్):



వైసీపీ అధిష్టానం అన్నమయ్య జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శిగా కోటపాటి పెంచలయ్య నియమిస్తూ ఆదివారం ఆదేశాలు జారీ చేసింది. మండలకేంద్రమైన సిద్దవటం గ్రామ పంచాయతీకి చెందిన కోటపాటి పెంచలయ్య ను జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శిగా నియమించేందుకు కృషి చేసిన రాజంపేట ఎమ్మెల్యే అకేపాటి అమర్నాథ్ రెడ్డి కి, రాజంపేట ఎంపి మిథున్ రెడ్డి కి ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. సిద్దవటంలో ఆదివారం ఆయన మాట్లాడుతూ వైసీపీ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ని రాబోయే రోజుల్లో ముఖ్యమంత్రిని చేసేందుకు అహర్నిశలు కృషి చేయడం జరుగుతుందన్నారు. కూటమి ప్రభుత్వంలో జిల్లాలోని ఎస్సీ లకు జరుగుతున్న అన్యాయాలు, అక్రమ కేసులపై వైసీపీ పార్టీ తరుపున పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఎస్సీల అభివృద్ధి వైసీపీ తోనే సాధ్యమవుతుందన్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ లకు పెద్దపీట వేసి ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందజేయడం జరిగిందన్నారు. 16 నెలలు నుంచి అధికారంలోకి వచ్చిన కూటమి సర్కార్ ఇచ్చిన హామీలను తుంగలోకి తొక్కిందన్నారు. కూటమి ప్రభుత్వ హాయంలో రాష్ట్రంలో ప్రస్తుతం నకిలీ మద్యం మాఫియా జరుగుతోందని ఆయన ఆరోపించారు.

## ఎక్సైజ్ సురక్ష మొబైల్ యాప్పై అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న గూడూరి ఎరిక్షన్ బాబు

ఎర్రగొండపాలెం మండల, రిపోర్టర్ నారాయణ(శుభోదయం న్యూస్):



కల్తీ మద్యం లేకుండా చేయడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని, కల్తీ మద్యం ఘటనలను పూర్తిస్థాయిలో అడ్డుకట్ట వేయడానికి ఎక్సైజ్ శాఖ సురక్ష యాప్ను తీసుకొచ్చిందన్నారు. ఏ స్థాయిలో వ్యక్తులైనా కల్తీ మద్యాన్ని ప్రోత్సహించినా, విక్రయించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎక్సైజ్ శాఖ అధికారులతో కలిసి యర్రగొండపాలెంలోని పుల్లల చెరువు రోడ్ లోని మద్యం దుకాణాన్ని సందర్శించి యాప్ గురించి అవగాహన కల్పించారు. లైసెన్సుదారులు సురక్ష యాప్ ద్వారా మద్యం సీసాలను స్కాన్ చేసి విక్రయిస్తున్నారా..? యాప్లో వివరాలు నమోదవుతున్నాయా లేదా అని పరిశీలించారు. మద్యం కొనుగోలు చేసేందుకు వచ్చిన వినియోగదారులకు యాప్ ప్రయోజనాలపై అవగాహన కల్పించిన గూడూరి ఎరిక్షన్ బాబు

## భారీ వర్షాలను నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి

ఏలూరు జిల్లా, జంగారెడ్డిగూడెం రిపోర్టర్ కిషోర్ బాబు (శుభోదయం న్యూస్):



జంగారెడ్డిగూడెం పేరం పేటభారీ వర్షాలకు జిల్లాలో వివిధ పంటలు దెబ్బతిని నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ డిమాండ్ చేశారు.ఆదివారం పేరంపేట,పంగిడిగూడెం గ్రామాల్లో భారీ వర్షాలకు నేల వాలిన వరి పంట పొలాలను పరిశీలించారు.ఈసందర్భంగా కె.శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లాలో వరి, పత్తి, పొగాకు, మినుములు, కూరగాయల పంటలకు నష్టం వాటిల్లిందని చెప్పారు.పంట నష్టాలను నమోదు చేసి అన్ని పంటలకు పరిహారం చెల్లించాలన్నారు. తుఫాన్ హెచ్చరికలు ఉండడంతో రైతుల ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రైతులకు 50 శాతం సబ్సిడీపై టార్పాలిన్లు అందించాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బొడ్డు రాంబాబు, రైతులు పంపన పాపయ్య, గోలి నర్సిరెడ్డి, గోలి సత్తిరెడ్డి, వందనపు సాయిబాబా, పర్రెడ్డి లక్ష్మిరెడ్డి,ముళ్ళపూడి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## మోంత తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో ఏలూరు జిల్లాలో రెండు రోజుల డిజాస్టర్ సెలవులు

పెదపాడు మండల, రిపోర్టర్ వనేకూటి నవీన్(శుభోదయం న్యూస్):

మోంత తుఫాన్ ప్రభావం దృష్ట్యా ఏలూరు జిల్లాలోని అన్ని మేనేజ్మెంట్లకు చెందిన అన్ని కేటగిరీల పాఠశాలలకు అక్టోబర్ 27 మరియు 28 తేదీలలో (సోమవారం, మంగళవారం) డిజాస్టర్ సెలవులు ప్రకటించారు. ఈ మేరకు డి.వై.ఈ.ఓ. మరియు ఎం.ఓ.ఓ. లు ఆదేశాలు జారీ చేశారు.ప్రైవేట్ మేనేజ్మెంట్లు సహా ఎవరైనా పాఠశాలల్లో స్టడీ క్లాసులు లేదా అదనపు తరగతులు నిర్వహించినట్లయితే వారిపై శాఖాపరమైన కఠిన చర్యలు తీసుకోబడతాయని అధికారులు హెచ్చరించారు.

## బంగాళాఖాతంలో "మొంథా" తుఫాన్ 27 నుంచి 29 వరకు తీరం దాటే అవకాశం

: పోలవరం ఎమ్మెల్యే హెచ్చరిక

ఏలూరు జిల్లా, పోలవరం కిషోర్ బాబు (శుభోదయం న్యూస్):



పోలవరం క్యాంపు కార్యాలయంలో ప్రింటర్ మీడియా సమావేశంలో ఈరోజు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు సూచించారు.ఎమ్మెల్యే రైతులు, కూలీలు, వ్యాపారస్తులు మరియు సాధారణ ప్రజలు అవసరమైతే తప్ప బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వాగులు, కాలువలు పొంగి పొర్లే సమయంలో వాటిని దాటే ప్రయత్నం చేయకూడదని హెచ్చరించడం జరిగింది.తుఫాన్ ప్రభావం సమయంలో ఎవరూ ప్రమాదంలో పడకుండా ఉండేలా స్థానిక అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో ముందస్తు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రజల భద్రతే ప్రాధాన్యమని ప్రజల శ్రేయస్సు మా శ్రేయస్సు అని ఎమ్మెల్యే తెలియజేసినారు.

## మోంథా తుఫాన్ ముందస్తు చర్యల్లో భాగంగా కోఆర్డినేషన్ సమావేశం

ఏలూరు జిల్లా, ప్రతినిధి ప్రసాద్ (శుభోదయం న్యూస్):



మోంథా సైక్లోన్ నేపథ్యంలో ఎలాంటి ప్రమాద పరిస్థితులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టేందుకు ఈ రోజు చింతలపూడి తహసీల్దార్ కార్యాలయంలో అన్ని ప్రభుత్వ శాఖలతో సమన్వయ సమావేశం నిర్వహించబడింది.ఈ సమావేశం తహసీల్దార్ ఆధ్వర్యంలో జరిగింది. ఇందులో రెవెన్యూ, మున్సిపల్ అధికారులు, పోలీసు శాఖ, విద్యుత్, వైద్య, వ్యవసాయ, గ్రామీణ అభివృద్ధి, అగ్నిమాపక, రెవెన్యూ తదితర విభాగాల అధికారులు పాల్గొన్నారు.సమావేశంలో తుఫాన్ సమయంలో ప్రజల భద్రత, తక్కువ ప్రాంతాల్లో నివసించే కుటుంబాల తరలింపు, సహాయ శిబిరాల ఏర్పాటు, అత్యవసర సేవల సిద్ధత, మరియు వర్షాలు, గాలుల కారణంగా కలిగే నష్టాలను తగ్గించే చర్యలపై చర్చ నిర్వహించిన అధికారులు

## స్వతంత్ర సమరయోధుడు అల్లూరి సీతారామరాజు విగ్రహావిష్కరణ...

ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం, రిపోర్టర్ కిషోర్ బాబు(శుభోదయం న్యూస్):




జంగారెడ్డిగూడెం బైపాస్ రోడ్ లో ఎన్టీఆర్ విగ్రహం ఎదురుగా స్వతంత్ర సమర యోధుడు విప్లవ యోధుడు శ్రీ అల్లూరి సీతారామరాజు విగ్రహాన్ని అప్ ల్యాండ్ క్షత్రియ సేవా సమితి వారి ఏర్పాటు చేయడమైనది. ఈ విగ్రహాన్ని ఉంగటూరు శాసనసభ్యులు శ్రీ పచ్చమట్ల ధర్మరాజు చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పోల్నటీ బాబ్జి, షేక్ ముస్తఫా, తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

## మోంథా తుఫాన్ ప్రభావంతో ఏలూరు జిల్లాలో పాఠశాలలకు రెండు రోజుల డిజాస్టర్ సెలవులు

పెదపాడు మండల, రిపోర్టర్ నవీన్ (శుభోదయం న్యూస్):




ఏలూరు జిల్లా పెదపాడు మండలంలో వాతావరణ శాఖ జారీ చేసిన మంద తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో, జిల్లా విద్యా అధికారుల ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని మేనేజ్మెంట్లకు చెందిన అన్ని కేటగిరీల పాఠశాలలకు రేపు మరియు ఎల్లుండి (27.10.2025 సోమవారం, 28.10.2025 మంగళవారం) తేదీలను డిజాస్టర్ సెలవు దినాలుగా ప్రకటించారు.ప్రైవేట్ మేనేజ్మెంట్లు సహా ఎవరైనా ఈ రోజుల్లో స్టడీ క్లాసులు లేదా అదనపు తరగతులు నిర్వహించినట్లయితే, సంబంధిత మేనేజ్మెంట్లపై శాఖాపరమైన కఠిన చర్యలు తీసుకోబడతాయని అధికారులు హెచ్చరించారు.

# ఆర్ఎంపీ డాక్టర్ లపై చర్యలు తీసుకోవాలి

సిపిఐ మండల కార్యదర్శి పెద్దుల్లపల్లి ప్రభాకర్

బద్వేల్ నియోజకవర్గం, రిపోర్టర్ శివారెడ్డి (శుభోదయం న్యూస్):




బ్రహ్మంగారిమఠం మండలంలోని అనుమతులు లేకుండా వైద్యం చేస్తున్న ఆర్ఎంపీ డాక్టర్లపై చర్యలు తీసుకొని క్రిమినల్ కేసుల నమోదు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మండల కార్యదర్శి పెద్దుల్లపల్లి ప్రభాకర్ డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ....... మండల కేంద్రంలో దాదాపు ఆరు మందికి పైగా ఆర్ఎంపీ డాక్టర్లు ఉన్నారని అదేవిధంగా మండల వ్యాప్తంగా మల్లేపల్లి సోమిరెడ్డిపల్లి, గుండాపురం, పెద్దురాజుపల్లి, నందిపల్లి ప్రధాన రహదారుల వద్ద హెల్త్ సెంటర్లు ఏర్పాటు చేసుకొని పేద ప్రజలే టార్గెట్ గా చేసుకొని వచ్చిరాని ప్రాక్టీస్ తో ప్రజలకు చికిత్స అందిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని ఆయన అన్నారు. కేవలం ప్రథమ చికిత్స మాత్రమే చేయాల్సిన ఆర్ఎంపీ డాక్టర్లు సెలైన్లు పెట్టడం పెద్ద పెద్ద జబ్బులకు కూడా మందులు ఇవ్వడం పెద్ద పెద్ద జబ్బులకు సైతం ఆర్ఎంపీ డాక్టర్లు కీలకంగా వైద్యం చేస్తున్నారని అదేవిధంగా ఆర్ఎంపీ డాక్టర్లే ఎంబిబిఎస్ డాక్టర్ల మాదిరిగా బ్రహ్మంగారిమఠంలో చలామణి అవుతున్నారని, చర్యలు తీసుకోవాల్సిన వైద్యాధికారులు ఆర్ఎంపీ డాక్టర్ల పట్ల నిర్లక్ష్యమైన వైఖరి సరికాదని ఆయన అన్నారు. బ్రహ్మంగారిమఠం మండల కేంద్రంలో ఆరుమందికి పైగా ఆర్ఎంపి డాక్టర్లు చికిత్స చేస్తున్నారని, అదేవిధంగా మల్లెపల్లిలో ఇద్దరూ గుండాపురంలో ఒకరు పెద్దిరాజుపల్లెలో ఒకరు నందిపల్లెలో ఇద్దరు ఇలా ప్రతి గ్రామంలో ఆర్ఎంపి క్లినిక్లు ఓపెన్ చేసి వచ్చి రాని వైద్యం చేసి ప్రజల ప్రాణాలు గాలిలో కలుపుతున్నారని, తప్పనిసరిగా ఆర్ఎంపీ డాక్టర్లపై క్రిమినల్ కేసు నమోదు చేసి హాస్పిటలను సీజ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. బ్రహ్మంగారి మఠం మండలంలో ఒక్క ఆర్ఎంపి సెంటర్ కి కూడా పర్మిషన్ లేదని అనుమతులు లేకుండ ప్రథమ చికిత్స కేంద్రాలను నడుపుతున్న ఆర్ఎంపీ డాక్టర్లపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. నిన్న మల్లెపల్లి గ్రామపంచాయతీ చెంచయ్య గారి పల్లె గ్రామంలో ఆర్ఎంపీ డాక్టర్ నిర్వాకం వల్ల జరిగిన మహిళ మృతిని దృష్టిలో పెట్టుకొని ఆర్ఎంపీ డాక్టర్ల క్లినిక్లను సీజ్ చేసి డాక్టర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మండల వ్యాప్తంగా ఉన్న ఆర్ఎంపీ క్లినిక్లను సీజ్ చేయకపోతే డాక్టర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేయకపోతే భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో ప్రత్యక్ష ఆందోళనలకు దిగుతామని ఆయన హెచ్చరించారు.

# ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడానికి స్వచ్ఛంద సేవా సంస్థలు ముందుకు రావాలి

ఏలూరు జిల్లా, ప్రతినిధి ప్రసాద్ (శుభోదయం న్యూస్):



ఏలూరు జిల్లా కొయ్యలగూడెంలో ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడానికి స్వచ్ఛంద సేవా సంస్థల వారు ముందుకు రావాలని మానవతా సంస్థ అధ్యక్షులు మందపాటి. రామకృష్ణ పేర్కొన్నారు. స్థానిక ఎస్సీ కాలనీకి చెందిన ముప్పిడి విజయ్ ఇటీవల కాలంలో అనారోగ్యానికి గురి కావడంతో అతని వైద్య ఖర్చు నిమిత్తం 3000 రూపాయలు అందజేశారు. స్వచ్ఛంద సేవా సంస్థల వారు చేస్తున్న సేవలకు ఎంతోమంది కి లబ్ధి చేకూరుతుందని ఆపదలో ఉన్న మమ్ములను ఆదుకోవడానికి ముందుకు వచ్చిన మానవతా సంస్థ సభ్యులందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు విజయ్ కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నక్క బాబి, రాము, ముప్పనపల్లి వెంకటేశ్వరరావు, వి ఎస్ ఎన్ స్వామి, షేక్ బాషా, తీగిరిపల్లి చంటి, మోహన్ రావు, రమేష్, మట్టే శ్రీను, ఎస్ బి జి శేఖర్, నిడదవోలు. రామారావు పాల్గొన్నారు.

## డీసీ చైర్మన్ చొరవతో కాల్వ గండి సమస్య పరిష్కారం

ఏలూరు జిల్లా, ప్రతినిధి ప్రసాద్(శుభోదయం న్యూస్):



ఏలూరు జిల్లా ముసునూరు మండలంలోని కొర్లగుంట శివారు తాళ్ళవల్లి మీదుగా తుక్కులూరు, నూజివీడు వెళ్లే రహదారిలో గుర్రాలమ్మ–గుర్రాలయ్య గుడి సమీపంలో గత కొన్ని రోజులుగా నాగార్జున సాగర్ కాలువ వంతెన వద్ద గండ్లు పడి రోడ్డు అస్తవ్యస్తంగా మారి పోయింది.దీంతో వాహనదారులు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు.ఈ విషయాన్ని గుర్తించిన డి సి చైర్మన్ రాపర్ల బాలకృష్ణ చొరవ తీసుకుని ఇరిగేషన్ అధికారులకు సమస్య తీవ్రతను వివరించారు. స్పందించిన అధికారులు ఆదివారం గండి పూడ్పించి రోడ్డు బాగు చేయించారు. చొరవ చూపిన బాలకృష్ణకు మండల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# పోలవరం ఎమ్మెల్యే చిర్రి ని కలిసిన ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల





జీలుగుమిల్లి(శుభోదయం న్యూస్):

పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ను ఆయన నివాసంలో ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇరువురు నాయకులు ప్రాంతీయ అభివృద్ధి, ప్రజా సమస్యలు, ప్రభుత్వ పథకాల అమలు వంటి పలు అంశాలపై చర్చించారు. ఉంగుటూరు ఎమ్మెల్యే ధర్మరాజు ను పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు సాదరంగా ఆహ్వానించి, స్నేహ పూర్వకంగా పలకరించారు. ఈ సమావేశంలో ఇరువురు ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గాల మధ్య పరస్పర సహకారం కొనసాగించాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటం సాయి, జీలుగుమిల్లి సొసైటీ అధ్యక్షులు సరిపల్లి సత్యనారాయణ రాజు పాల్గొన్నారు.

## మొంథా తుఫాన్ ప్రభావం సూర్యలంక బీచ్ కు యాత్రికుల రాకపోకలు పూర్తిగా నిలిపివేత

బాపట్ల(శుభోదయం న్యూస్):



బాపట్ల జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ ఆదేశాల మేరకు బాపట్ల జిల్లా పరిధిలోని బీచ్ లన్నిటిని తాత్కాలికంగా మూసివేయడంతో సూర్యలంక బీచ్ కు విచ్చేసిన యాత్రికులను వెనుతిరిగి పంపించి వేస్తున్న బాపట్ల రూరల్ సీఐ శ్రీనివాసరావు. తదుపరి ఉత్తర్వులు వచ్చేంతవరకు బీచ్ లన్ని మూసివేయటం జరుగుతుందని తెలియజేయడమైనది.

# అప్రమత్తంగా ఉండండి పుకార్లు నమ్మవద్దు

జిల్లా కలెక్టర్ డా.వినోద్ కుమార్

బాపట్ల(శుభోదయం న్యూస్):



పరిధిలో 'మొంథా' తుఫాన్ ప్రభావం దృష్ట్యా జిల్లా కలెక్టర్ డా. వి. వినోద్ కుమార్, ఐ.ఏ.ఎస్. ప్రజలకు కీలక సూచనలు చేశారు. ఆదివారం కలెక్టర్ కార్యలయంలో మీడియాతో మాట్లాడుతూ ప్రజల భద్రతకు సంబంధించి పలు సూచనలు చేశారు.అధికారిక సమాచారం కోసం మొబైల్ ఫోన్ను ఛార్జ్ చేసి ఉంచుకోవాలని, అత్యవసర హెచ్చరికల కోసం ఎస్ఎంఎస్ సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అధికారులు సూచించిన సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని, వారి సూచనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. సోషల్ మీడియాలో లేదా ఇతరుల ద్వారా వచ్చే తప్పుడు సమాచారం, పుకార్లను నమ్మవద్దని, భయాందోళన చెందకుండా ప్రశాంతంగా ఉండాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అత్యవసర పరిస్థితుల్లో తప్ప బయటకు వెళ్లవద్దని, వాహన ప్రయాణాలు చేయవద్దని సూచించారు.ఇంటి విద్యుత్ ప్రధాన స్విచ్ను ఆఫ్ చేసి, ఎలక్ట్రిక్ ఉపకరణాలను ప్లగ్ నుంచి తీసేయాలని, తెగిపోయిన తీగలు, స్తంభాలను తాకరాదని హెచ్చరించారు. పాత భవనాలు, చెట్లు, విద్యుత్ వైర్లు వంటి ప్రమాదకర ప్రాంతాలకు దూరంగా ఉండాలని సూచించారు.శుభ్రమైన తాగునీరు, చెడిపోని ఆహారం, మందులు, టార్చ్, బ్యాటరీలు, కొవ్వొత్తులు, అగ్గిపెట్టెలు, ముఖ్య పత్రాలు వంటి అత్యవసర కిట్ను సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు.మత్స్యకారులు సముద్రం లేదా వాగుల్లో చేపల వేటకు వెళ్లకూడదని, సహాయం అవసరమైతే జిల్లా కంట్రోల్ రూమ్ 08643–220226 నంబర్కి సంప్రదించాలని సూచించారు.పశువులు, పెంపుడు జంతువులకు కట్టిన తాడును విప్పి వదిలివేయాలని, విలువైన వస్తువులు, పత్రాలను వాటర్ ప్రూఫ్ కంటైనర్లో ఉంచాలని సూచించారు. గర్భిణీ స్త్రీలు జాగ్రత్తగా ఉండాలని, సమీప పీహెచ్సీలు అందుబాటులో ఉంటాయని కలెక్టర్ తెలిపారు.

## తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో జరగవలసిన ప్రజల సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం తాత్కాలికంగా రద్దు

బాపట్ల(శుభోదయం న్యూస్):



బాపట్ల జిల్లాతుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో సోమవారం జరగవలసిన ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం తాత్కాలికంగా రద్దు,తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో, ది: 27.10.2025 న సోమవారం బాపట్ల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జరగవలసిన ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్ ఆదివారం పత్రికా ప్రకటనలో వెల్లడించారు.

# నవంబర్ 4న కనిగిరి లో జరగనున్న వైఎస్ఆర్సీపీ “కోటి సంతకాలు

ప్రజా ఉద్యమం” ర్యాలీ పోస్టర్ ఆవిష్కరణ

పామూరు మండల, రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్):



గౌరవ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి గాపిలుపు మేరకు కనిగిరి వైఎస్ఆర్సిపి పార్టీ ఇంచార్జి దద్దల నారాయణ యాదవ్ సారధ్యంలో నవంబర్ 4 వ తేదీన మంగళవారం నాడు కనిగిరి లో జరగబోయే మెడికల్ కాలేజీల ప్రైవేటికరణకు వ్యతిరేకంగా చేసే కోటి సంతకాలు ప్రజా ఉద్యమం' ర్యాలీకి సంబందించిన పోస్టర్ ఆవిష్కరణ చేసిన పామూరు మండలం పార్టీ అధ్యక్షులు లిగంగసాని హుస్సేన్ రెడ్డి గారు, శ్రీ మతి గంగసాని లక్ష్మీ పామూరు మండలం ఎంపీపీ (రాష్ట్ర మహిళా విభాగం జోనల్ ప్రెసిడెంట్),ప్రకాశం జిల్లా టీచర్ల విభాగం అధ్యక్షులు కల్లూరి రామిరెడ్డి గారు,రాష్ట్ర గ్రీవెన్స్ సెల్ కార్యదర్శి గట్ల విజయ భాస్కర్ రెడ్డి గారు, గంగసాని హుస్సేన్ రెడ్డి గారు మాట్లాడుతూ మంగళవారం నాడు కనిగిరి లో జరగబోయే ప్రజా ఉద్యమం' ర్యాలీకి పామూరు మండలం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొని ఈ ప్రజా ఉద్యమం' ర్యాలీనీ విజయవంతం చెయ్యాలి అని కోరుకుంటున్నాము. ఈ కార్యక్రమంలో పాల్గొన్న షేక్ చాంద్ బాషా (బుజ్జి భాయ్), సీనియర్ నాయకులు జొన్నలగడ్డ గోవిందయ్య గారు, షేక్ నాయబ్ రసూల్ గారు, శ్రీరామ్ శ్రీనివాసులు, మెడబలి గురవయ్య, తుపాకుల ఆంజనేయులు మిరియం రామారావు,నాగి రసూల్ షేక్ సలీం, పిరికిటి వెంకట నారాయణ, తల్లా నాగేశ్వర రెడ్డి, తుమ్మ పిచ్చి రెడ్డి, సుట్టినేని రవణయ్య , అనంత రెడ్డి, వేముల గురుస్వామి, జాజం శ్రీరాములు, మోరుబోయిన రాధా కృష్ణా, బివి రెడ్డి, రాగిపిండి సత్యం రెడ్డి, బోడే శ్రీనివాసులు రెడ్డి, పోలంరెడ్డి రవణరెడ్డి, ఎండ్లూరి సాల్మాన్, దాసరి సత్యం, ఇండ్ల నంద కిషోర్, చప్పిడి గంగశేఖర్, దొడ్డ యలమంద, దొడ్డ నాగభూషణం, తొలుసూరి కొండయ్య, కోటపాటి మాలకొండయ్య, చల్లా నారాయణం, సరిపోగు నారాయణ, మాదాల మహేశ్వరావ్,కర్ర కృపదానం,పుట్లూరి రవీంద్రారెడ్డి, ఏలిక అచ్చయ్య, గుమ్మాల వెంకటేశ్వర్లు,మద్దులూరి మహేష్, తేలుకొట్టు శ్రీనివాసులు,మద్దులూరి మాల్యాద్రి, పావూరి నారాయణ, డబ్బుకొట్టు శివ, కోడూరి రామ సుబ్బారెడ్డి, వరుకుటి భాస్కర్ రెడ్డి, ధూపాటి జగన్, కుమ్మరీకుంటా శాంసంగ్, అంకేపల్లి రావణారెడ్డి, పోలు మల్లికార్జున రెడ్డి, కందుల శివ రామిరెడ్డి, బత్తుల మస్తాన్ రెడ్డి, ఉడుముల కృష్ణ రెడ్డి, కోటపాటి వెంకటస్వామి రెడ్డి, రాచకొండ మహేంద్ర, భూసి వెంకటేశ్వర రెడ్డి, కసిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి,మూలే కోటి రెడ్డి, దండు నారాయణ రెడ్డి, బోయల్ల తిరుపతి రెడ్డి,బోయల్ల మాధవ, కల్లూరి జగన్,బోట్ల హజరత్, పాలకొండు నాగేశ్వర్, చింతలపూడి మల్లికార్జున రెడ్డి, మితికేల బాలకృష్ణ, రేగలగడ్డ నాగరాజు, చింతంరెడ్డి బాలిరెడ్డి, మన్నెం మాధవ రావు, కరణం వెంకటరావు, గుంజి రవీంద్ర,షేక్ నాగూర్, పల్లపు వెంగళరావు, కామేపల్లి మాధవ, దుద్దుకూరి నరేష్, మల్లే కొండలరావు, సైకం సుబ్బారెడ్డి 80 నాయబ్ రసూల్, షేక్ నాగూర్ బాషా, షేక్ రసూల్, షేక్ రసూల్, పోలేపల్లి సిద్దయ్య, షేక్ కాలేశా పటాన్ రసూల్ ఖాన్, షేక్ రసూల్ ఖాన్, సోమిరెడ్డి బోస్ యాటా వీరస్వామి, ఇర్రి వినోద్ రెడ్డి, సిద్ధవటం మహేంద్ర రెడ్డి, పిక్కిలి రమణ, మన్నారు వెంకటేశ్వర్లు , షేక్ ఖాజావలి, రాగిపిండి మాలకొండ రెడ్డి, కోడూరి ప్రకాష్ రెడ్డి, చేతల రమణయ్య , షేక్ చాంద్ బాషా, షేక్ బడే, డబ్బకొట్టు శివ, మానం ప్రసాద్ కాకు ఆది నారాయణ,బత్తుల మహేందర్ రెడ్డి. మరియు వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## మొంథా తుఫాను నేపథ్యంలో భైరవకొనకు వచ్చే పర్యాటకులు, భక్తులు జాగ్రత్తలు పాటించాలని పామూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం. భీమా నాయక్ విజ్ఞప్తి

పామూరు మండల, రిపోర్టర్ బండి రమేష్(శుభోదయం న్యూస్):




ప్రకాశం జిల్లాలోని ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన పర్యాటకేంద్రమైన సిఎస్పురం మండ లంలోని భైరవకోన కు తుఫాను కారణంగా భైరవకోనకు భక్తులు పర్యాటకులు రావద్దని పామూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం భీమా నాయక్ సూచించారు వాతావరణ శాఖ జారీ చేసిన మొంథా తుఫాను హెచ్చరికల నేపథ్యంలో ప్రకాశం జిల్లాకి కూడా తుఫాను ప్రభావం ఉండటంతో కార్తీకమాస పవిత్ర స్నానాలు ఆచరించే భక్తులు రేపు అనగా 27.10.2025 కార్తీక మాసం వచ్చే పర్యాటకులు భక్తులు అంతేకాక గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా భైరవకోనని జలపాతం మరియు నీటి ప్రవాహం ఎక్కువగా ఉండటం వలన అక్కడ కూడా స్నానం కొరకు దిగవద్దని మరియు భైరవకోన వచ్చే దారిలో కల్వర్టు వద్ద నీరు అధికంగా ప్రవహిస్తుందని భక్తులకు విజ్ఞప్తి. కావున భక్తులందరూ పోలీసు వారి విజ్ఞప్తిని గమనించి రేపు కార్తీక సోమవారం భైరవకోనకు రావద్దని కోరుచున్నాము.

## పివి సురేష్ సేవలు అభినందనయం దంపతులకు ఘన సన్మానంతో నేషనల్ అవార్డు అందజేత

బాపట్ల(శుభోదయం న్యూస్):




బాపట్ల జిల్లా కర్లపాలెం మండలంలో గత 24 సంవత్సరాలుగా విద్యా, సేవా రంగాలలో శ్రీ భార్గవి హై స్కూల్ డైరెక్టర్ పివి సురేష్ చేస్తున్న సేవలు అభినందనీయమని గుంటూరు కృష్ణా జిల్లాల మాజీఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు అన్నారు. ఆదివారం గుంటూరు రెవిన్యూ కళ్యాణ మండపంలో నేషనల్ ఏపీజే అబ్దుల్ కలాం 2025 అవార్డు ప్రధాన ఉత్సవ సభలో లక్ష్మణరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అవార్డు ప్రధాన ఉత్సవ సభ లో లక్ష్మణరావు మాట్లాడుతూ విద్యారంగం తో పాటుగా సుమారు 15 సంవత్సరాల పాటు జర్నలిస్టుగా పనిచేసిన సురేష్ సేవలు మరువలేనివి అన్నారు. సభలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ షేక్ వహీద్ హుస్సేన్ మాట్లాడుతూ రానున్న కాలంలో సురేష్ మరిన్ని సేవా కార్యక్రమాలతో పాటుగా ఎంతోమంది విద్యార్థులను ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దాలని కోరారు. జన విజ్ఞాన వేదిక ప్రెసిడెంట్ వి లక్ష్మణ రెడ్డి ఎస్ పి ఎల్ టి ఓ టీచర్స్ ఆర్గనైజేషన్ నేషనల్ ప్రెసిడెంట్ పి నాగయ్య అప్పమ వైస్ ప్రెసిడెంట్ మస్తానావు రాష్ట్ర జాయింట్ సెక్రటరీ కాటూరి వెంకటేశ్వరరావు అప్స స్టేట్ ట్రెజరర్ చెరుకూరి శ్రీహరి ఏసీ లా కాలేజ్ వైస్ ప్రిన్సిపల్ రాణి అమృత వర్షిని పలువురు భార్గవి హై స్కూల్ డైరెక్టర్ పివి సురేష్ లక్ష్మీ దంపతులను దిశాలు వాళ్ళు పూలమాలలు మెమొంటోళ్లు తో ఘనంగా సత్కరించారు.

## నెల్లూరు పార్లమెంట్ సభ్యులును కలిసిన లింగసముద్రం తెలుగుదేశం మండల పార్టీ మాజీ అధ్యక్షులు శ్రీ వేముల గోపాలరావు

లింగసముద్రం, కె సురేష్ (శుభోదయం న్యూస్):




లింగసముద్రం మండల తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు వేముల గోపాలరావు నెల్లూరు ఎంపీని మర్యాదపూర్వకంగా కలసి జరిగింది వివిధ సమస్యలపై ఎంపీతో మాట్లాడటం జరిగింది ఎంపీ తెలిపిన సమస్యలపై సానుకూలంగా స్పందించి అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు ఎంపీని కలిసిన వారిలో కండే మాలకొండయ్య గారు వెన్నపూస సురేష్ రెడ్డి జి బాల నారాయణ ఉమ్మడిశెట్టి నాగేశ్వరావు మరియు తదితరులు కలిసినారు

## ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిని సన్మానించిన టిటిడి బోర్డు మెంబర్ వైద్యం శాంతారామ్

శ్రీకాళహస్తి, రిపోర్టర్ బాబు (శుభోదయం న్యూస్):



శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవారి దర్శనార్థం విచ్చేసిన టీటీడీ ధర్మకర్తలు మండలి సభ్యులు వైద్యం శాంతారామ్ దంపతులు ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ని కలిసి సన్మానించి శ్రీకాళహస్తిలో నాయి బ్రాహ్మణులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు.ఎమ్మెల్యే నాయి బ్రాహ్మణ సమస్యలు పరిష్కరించేందుకు ఎల్లప్పుడూ ముందుంటానని తెలిపారు.అనంతరం స్వామి అమ్మవార్లను దర్శించుకుని తీర్థ ప్రసాదాలు అందుకున్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ మంగళం ప్రభాకర్,నెల్లూరు జిల్లా ఇదర శ్రీనివాసులు,తిరుపతి పార్లమెంట్ సోషల్ మీడియా కన్వీనర్ కోటా చంద్రశేఖర్,నాయి బ్రాహ్మణ సాధికార సమితి నాయకులు వీర రాఘవులు,డి.కృష్ణమూర్తి పాల్గొన్నారు.

## భారీ వర్షాల ప్రభావం వల్ల ప్రజలుఅప్రమత్తంగా ఉండండి

సిద్ధవటం మండల, విలేకరి జాకీర్ హుస్సేన్(శుభోదయం న్యూస్):



భారీ వర్షాల కారణంగా సిద్ధవటం మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని టిడిపి మండల అధ్యక్షులు రాజశేఖర్ యాదవ్ తెలిపారు ఈ సందర్భంగా ఆయన ఆదివారం మూలపల్లె గ్రామం లోని తన నివాసంలో ఆయన మాట్లాడుతూ సోమ మంగళవారం భారీ వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పెన్నా పరివాహ ప్రాంతాలైన పల్లె ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏదైనా విపత్తు జరిగితే టిడిపి కార్యకర్తలు సహాయ కార్యక్రమంలో పాల్గొనాలని వాగులు వంకలు వద్ద జాగ్రత్త వహించాలన్నారు. టిడిపి మండల అధ్యక్షులు రాజశేఖర్ యాదవ్.

## వైభవంగా మానసా దేవి విగ్రహ ప్రతిష్ట భక్తులను ఆశీర్వదించిన పీఠాధిపతి.

సిద్ధవటం మండల, విలేకరి జాకీర్ హుస్సేన్(శుభోదయం న్యూస్):



కడప చెన్నై జాతీయ రహదారి కనుమలోపల్లి గ్రామం లోని శ్రీ దక్షిణ ముఖ ఆంజనేయస్వామి ఆంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటుచేసిన మానసా దేవి ఆలయంలో ఆదివారం మానసా దేవి అమ్మవారి నూతన విగ్రహ ప్రతిష్ట వైభవంగా జరిగింది ఈ కార్యక్రమానికి బ్రహ్మంగారిమఠం, తోట్లపల్లి అచలానంద ఆశ్రమం పీఠాధిపతి శ్రీ విరజానంద స్వామి పలు విశిష్టమైన పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా పీఠాధిపతి విరజానంద స్వామి మాట్లాడుతూ శాంతి స్వరూపిణి మానసా దేవి అమ్మవారిని పూజిస్తే అనుగ్రహం తప్పక లభిస్తుందని సిద్ధవటం మండలం ఎంతో ప్రసిద్ధిగాంచిందని శ్రీశైల దక్షిణముఖ ద్వారా గాంచిన ఈ ప్రదేశంలో మానసా దేవి విగ్రహ , ప్రాణ ప్రతిష్ట చేయడం శుభ పరిమాణం అని సకల శని గ్రహ, దోష నివారణ మరియు పలు సమస్యలతో బాధపడే వారు మానసా దేవి అమ్మవారిని మనశ్శాంతిగా భక్తితో పూజిస్తే అమ్మవారి కటాక్షం లభిస్తుందని తెలిపారు.ఆలయ ప్రధాన అర్చకులు వీరయ్య మాట్లాడుతూ కార్తీక మాసాలలో అమ్మవారిని ప్రతిష్ట అత్యంత వైభవంగా జరిగిందని మానసా దేవి ఆలయం మహా పుణ్యక్షేత్రంగా భక్తులకు అందుబాటులో వస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త లక్ష్మయ్య, నిత్య పూజేశ్వర ఆలయ ఇంచార్జ్ ఈవో శ్రీధర్, పలువురు పీఠాధిపతులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## జాతీయ రహదారికి తాత్కాలిక మరమ్మత్తులు

ఎస్ ఐ క్రాంతి

జీలుగుమిల్లి(శుభోదయం న్యూస్):



మండలం తాటియాకులగూడెం చెక్‌పోస్ట్ సమీపంలో జాతీయ రహదారిపై పెద్ద గుంతలు ఏర్పడడంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలుసు కున్న జీలుగుమిల్లి ఎస్ఐ వాసం క్రాంతికుమార్ ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, రాబోయే “మంధా” తుఫాన్ ప్రభావంతో సంభవించే వర్షాల సమయంలో ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టారు. వర్షాకాలం మొదలైనప్పటి నుండి జాతీయ రహదారి దెబ్బతినడంతో గుంతలు ఏర్పడగా, వాహన దారులు తారసపడే ప్రమాదం ఉండటంతో అధికారులు తక్షణమే చర్యలు ప్రారంభించారు. జీలుగుమిల్లి ఎస్ఐ వి. క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో చెక్‌పోస్ట్ పరిసర రహదారిపై గుంతలను పూడ్చే పనులు నిర్వహించారు. వర్షాలు ప్రారంభం కావడానికి ముందే ఈ పనులను పూర్తి చేయడం ద్వారా ప్రమాదాలు నివారించడమే లక్ష్యమని ఎస్ ఐ అన్నారు. వాహనదారులు సురక్షితంగా ప్రయాణించేందుకు, తుఫాన్ కారణంగా సంభవించే అసౌకర్యాలు తగ్గించేందుకు ఈ చర్యలు తీసుకున్నామని ఎస్ఐ క్రాంతి తెలిపారు.

## మోంథా తుఫాన్ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ఎస్ఐ క్రాంతి కుమార్

జీలుగుమిల్లి(శుభోదయం న్యూస్):



మోంథా తుఫాన్ తీరం దాటే అవకాశం ఉన్న నేపథ్యంలో జీలుగుమిల్లి మండలం ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ క్రాంతి కుమార్ సూచించారు. మండలంలోని పూచికపాడు, అంకన్నగూడెం, రాచన్నగూడెం జీలుగుమిల్లి తదితర ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున వాగులు, కాలువలు పొంగిపొర్లే అవకాశం ఉందని హెచ్చరించారు. ఆ ప్రాంతాల గుండా ప్రయాణించే ప్రజలు, రైతులు, కూలీలు జాగ్రత్తలు వహించాలని, ఎటువంటి ప్రమాదం లేదా నష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఎస్ఐ సూచించారు. అత్యవసరమైతే తప్ప ఇంటి బయటకు వెళ్లరాదని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## వైసీపీ అన్నమయ్య జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శిగా కోటపాటి పెంచలయ్య నియామకం.

సిద్ధవటం మండల, విలేకరి జాకీర్ హుస్సేన్(శుభోదయం న్యూస్):

వైసీపీ అధిష్టానం జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శిగా కోటపాటి పెంచలయ్య నియమిస్తూ ఆదివారం ఆదేశాలు జారీ చేసింది. మండలకేంద్రమైన సిద్దవటం గ్రామ పంచాయతీకి చెందిన కోటపాటి పెంచలయ్య ను జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శిగా నియమించేందుకు కృషి చేసిన రాజంపేట ఎమ్మెల్యే అకేపాటి అమర్నాథ్ రెడ్డి కి, రాజంపేట ఎంపి మిథున్ రెడ్డి కి ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. సిద్దవటంలో ఆదివారం ఆయన మాట్లాడుతూ వైసీపీ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ని రాబోయే రోజుల్లో ముఖ్యమంత్రిని చేసేందుకు అహర్నిశలు కృషి చేయడం జరుగుతుందన్నారు. కూటమి ప్రభుత్వంలో జిల్లాలోని ఎస్సీ లకు జరుగుతున్న అన్యాయాలు, అక్రమ కేసులపై వైసీపీ పార్టీ తరుపున పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఎస్సీల అభివృద్ధి వైసీపీ తోనే సాధ్యమవుతుందన్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో ని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ లకు పెద్దపీట వేసి ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందజేయడం జరిగిందన్నారు. 16 నెలలు నుంచి అధికారంలోకి వచ్చిన కూటమి సర్కార్ ఇచ్చిన హామీలను తుంగలోకి తొక్కిందన్నారు. కూటమి ప్రభుత్వ హాయంలో రాష్ట్రంలో ప్రస్తుతం నకిలీ మద్యం మాఫియా జరుగుతోందని ఆయన ఆరోపించారు.







# అప్పుడు నీడ పోయింది.. ఇప్పుడు గేదె దెయ్యం

తెలుగులో ఇప్పటివరకు చాలా హారర్ సినిమాలు వచ్చాయి. దాదాపుగా ప్రతిదానిలోనూ పెద్దవాళ్లు లేదంటే ఓ వయసు ఉండే పిల్లలు చనిపోయి దెయ్యాలుగా మారడం చూస్తుంటాం. కానీ 9 నెలల పిల్లాడు దెయ్యమై పగ తీర్చుకుంటే ఎలా ఉంటుంది? అనే కాన్సెప్ట్‌తో టాలీవుడ్‌లో ఓ మూవీ తీస్తున్నారు. అదే 'నెపోలియన్ రిటర్న్స్'. గతంలో నీడ పోయింది సర్ అనే స్టోరీతో మూవీ తీసిన ఆనంద్ రవి అనే దర్శకుడు.. ఇప్పుడు ఈ మూవీతో వస్తున్నాడు. దర్శకత్వం వహించడంతో పాటు హీరోగానూ ఆనంద్ రవి నటిస్తున్నాడు. ఆటో రాంప్రసాద్, దివి తదితరులు ఇతర పాత్రలు పోషిస్తున్నారు. ప్రస్తుతానికైతే గ్లింప్స్ రిలీజ్ చేశారు. ఇందులో గేదె దెయ్యం వచ్చింది, నన్ను పోలీస్ స్టేషన్‌లో కంప్లైంట్ చేయమంది అనే డైలాగ్స్ చెప్పారు. కానీ ఆదివారం జరిగిన ఈవెంట్‌లో దర్శకహీరో ఆనంద్ రవి మాట్లాడుతూ.. మెయిన్ ప్లాట్ ఏంటో చెప్పాడు. 9 నెలల వయసు అంటే సరిగా నిలబడం, నడవడమే రాదు. అలాంటిది పిల్లాడు దెయ్యంగా మారి పగ తీర్చుకోవడం అనే పాయింట్ బాగానే ఉంది. కానీ దాన్ని ప్రెజెంట్ చేస్తారో చూడాలి?

# ఎంత అలసిపోయినా అది చేస్తే మాత్రం.. ఎనర్జీ వచ్చేస్తుంది

ఇటీవల కాలంలో దక్షిణాదిన అతి తక్కువ సమయంలో 'స్టార్‌డమ్' సంపాదించిన హీరోయిన్లలో శ్రీలీల టాప్‌లో ఉంది. తెలుగులో బిజీగా ఉంటూనే, మరోవైపు బాలీవుడ్‌లోనూ ఎంటరవుతోంది డ్యాన్సింగ్ క్వీన్. మాస్ మహారాజ్ రవితేజ సరసన 'మాస్ జాతర 'తో అలరించేందుకు సిద్ధమైన ఈ వైరల్ వయ్యారి పంచుకున్న కొన్ని ముచ్చట్లివి..

సెట్లో నిశ్శబ్దంగా ఉండటం నాకు నచ్చదు. సెట్ అంతా కలియతిరుగుతూ, అందర్నీ పలకరిస్తూ సందడిగా ఉంటా. కో-స్టార్స్ మీద సరదాగా ప్రాంక్స్ చేస్తా. సెట్ నుంచి బయటకి రాగానే ఆ రోల్ నుంచి స్విచాఫ్ అయిపోతా. అందుకే ఒకేసారి రెండు మూడు సినిమాలు చేస్తున్నా. షూటింగ్‌తో ఎంత అలసిపోయినా... పుస్తకం తెరిస్తే మాత్రం ఆసక్తిగా చదువుతా. బుక్ రీడింగ్ చాలా ఇష్టం. కొత్త భాష నేర్చుకోవడం అంటే భలే ఆసక్తి. ఆరు భాషల్లో గలగలా మాట్లాడతా. ఇంట్లో అందరం తెలుగులోనే మాట్లాడతాం. బెంగళూరులో పెరిగాను కాబట్టి కన్నడ వచ్చు. భాష మీద ఇష్టంతో తమిళం నేర్చుకున్నా. మెడిసిన్ ముంబాయిలో చేయడం వల్ల హిందీ వచ్చేసింది. ఇక స్కూల్‌లో సెకండ్ లాంగ్వేజ్ ఫ్రెంచ్ కాబట్టి అది కూడా వచ్చు. ఇంగ్లీషు

ఎలాగూ మాట్లాడేస్తా. చిన్నప్పటి నుంచీ మేకప్ వేసుకోవడమంటే సరదా. అమ్మ హ్యాండ్‌బ్యాగ్ నుంచి లిప్‌స్టిక్ దొంగిలించి మరీ వేసుకునేదాన్ని. ఓసారి దొరికిపోయి అమ్మతో అట్లకాడ దెబ్బలు కూడా తిన్నా. అమ్మ చేసిన అన్నం, ముద్దపప్పు అంటే ఇష్టం. వాటికి నెయ్యి, ఆవకాయ జోడించి.. లొట్టలేసుకుంటూ లాగించేస్తా. పనీర్ మండీ అంటే చాలు... ఎనర్జీ వచ్చేస్తుంది. నిద్ర లేవగానే స్ట్రెచెస్ చేసి.. ఫోన్ చెక్ చేసుకుంటా. తర్వాత బ్లాక్ కాఫీ తాగి, కాసేపు వ్యాయామం చేస్తా. ఆపై కాసేపు ప్రశాంతంగా నచ్చిన సంగీతం వింటా. మ్యూజిక్ వింటే నాకు ఎక్కడలేని ఉత్సాహం వచ్చేస్తుంది. రోజంతా హైపర్‌గా ఉంటా. నేను మాట్లాడడం మొదలుపెడితే పాజ్ బటన్ ఉండదు. వస పిట్టలా వాగుతా. అందుకే 'నువ్వు గోడలతో కూడా మాట్లాడగలవు లీలా' అంటారు ఫ్రెండ్స్. నాకు కాబోయేవాడికి ముచ్చటగా మూడు లక్షణాలుండాలి. మొదటిది... కొన్ని విషయాల్లో నన్ను భరించడం కష్టం. అయితే ఆ కష్టాన్ని కూడా ఇష్టంగా భరించాలి. రెండోది... చక్కని హాస్య చతురతతో నవ్వించే వాడై ఉండాలి. మూడోది.. ఫ్యామిలీమ్యానై వుండాలి. ఈ మూడు గుణాలుంటే కళ్లు మూసుకుని ఓకే చేస్తా. కాకపోతే పెళ్లి చేసుకునేందుకు బోలెడు సమయం ఉంది. ఇప్పటికీ అన్ని విషయాల్లోనూ అమ్మ మీదే ఆధారపడతా. అమ్మ లేకుండా ఒంటరిగా నిద్రపోలేను. నాకు భయం. అందుకే ఔట్‌డోర్ షూటింగ్‌లకు అమ్మను వెంట తీసుకెళ్తా. కోపం వస్తే అమ్మ మీద అరిచేస్తా. కోపం చల్లారాక అమ్మను తిట్టినందుకు ఏడుస్తా.



# రష్మిక ముఖానికి సర్జరీ.. అసలేమైంది

ఇండస్ట్రీ .. ఒక గ్లామర్ ప్రపంచం. ఇక్కడ అందం అనేది చాలా ముఖ్యం. హీరోయిన్లకు అయితే అదే కెరీర్ అని చెప్పొచ్చు, అందుకే హీరోయిన్లు పొట్ట మాడ్చుకొని ఫిట్ గా ఉండడానికి జిమ్ చేస్తారు. ఇక అందాన్ని పెంచుకోవడానికి సర్జరీలు అని, ఫేస్ ట్రీట్ మెంట్స్ అంటూ చేయిస్తునే ఉంటారు. అయితే ఈ మధ్య ప్రతి ఒక్కరు కూడా ఫేస్ ట్రీట్ మెంట్ చేయించుకుంటున్నారు. లిప్ ఫిల్లర్లు వేయిస్తున్నారు. కొంతమందికి అవి సెట్ అవుతున్నా ఇంకొంతమందికి అస్సలు సెట్ అవ్వడం లేదు. ఇక ఇప్పుడు ఈ ఫేస్ ట్రీట్ మెంట్లు, సర్జరీల సంగతి ఎందుకు ఆంటే నేషనల్ క్రష్ రష్మిక మందన్నా సైతం ఆమె ముఖానికి ట్రీట్ మెంట్ చేయించింది. ఈ విషయాన్నీ రష్మికనే స్వయంగా చెప్పుకొచ్చింది. తాజాగా ఆమె ఎయిర్ పోర్ట్ లో ముఖానికి మాస్క్ తో కనిపించింది. సాధారణంగా సెలబ్రిటీలు అందరూ ముఖానికి మాస్క్ తోనే కనిపిస్తారు. కానీ, మీడియాకు ఫోటోలు ఇవ్వడానికి కచ్చితంగా మాస్క్ తీస్తారు. నిన్న రష్మిక ది గర్ల్ ఫ్రెండ్ ట్రైలర్ లాంచ్ ఈవెంట్ కోసం హైదరాబాద్ కు వస్తూ ఎయిర్ పోర్టులో దర్శనమిచ్చింది. బ్లాక్ అండ్ బ్లాక్ అవుట్ ఫిట్ లో బ్లాక్ మాస్క్ తో కనిపించింది. అక్కడ ఉన్న కెమెరా మ్యాన్స్.. రష్మికను మాస్క్ తీయమని కోరగా.. ఫేస్ ట్రీట్ మెంట్ అయ్యింది గయ్స్.. తీయలేను అని చెప్పింది. దీంతో రష్మిక ముఖం అందంగానే ఉంటుంది కదా.. పేస్ ట్రీట్మెంట్ ఎందుకు.. ? అని ఆరాలు తీయడం మొదలుపెట్టారు. ఇక ముందు ముఖానికి ఇప్పటి రష్మిక ముఖానికి కొద్దిగా తేడా కనిపిస్తుంది. ముఖ్యంగా ఆమె లిప్స్ దగ్గర సర్జరీ చేయించుకుందని నెటిజన్స్ మాట్లాడుకుంటున్నారు. ఆమె పై పెదవి ఉబ్బినట్లు కనిపిస్తుంది. ఇక పెళ్ళిలో కొత్తగా కనిపించడానికి అమ్మడు రెడీ అవుతుండొచ్చు అని మరికొందరుచెప్పుకొస్తున్నారు . ఏదిఏమైనా ఇలాంటివి మంచిది కాదు.. రష్మిక నేచురల్ గానే బావుంటుంది అని అభిమానులు చెప్పుకొస్తున్నారు.

# 2026లో చిరు ఫ్యాన్స్‌కి సూపర్బ్ ట్రీట్.. ఇక సందడే సందడి

మెగాస్టార్ చిరంజీవి పదేళ్ల గ్యాప్ తర్వాత రీ ఎంట్రీ ఇచ్చి వరుస సినిమాలతో సందడి చేస్తున్నారు. ఆయన రీ ఎంట్రీ చిత్రం ఖైదీ నంబర్ 150 సూపర్ హిట్ కావడంతో సినీ పరిశ్రమలో చిరు మళ్లీ తన ప్రత్యేక స్థానాన్ని సుస్థిరం చేసుకున్నారు. ఆ తర్వాత వచ్చిన ఆచార్య చిత్రానికి మంచి స్పందన రాకపోవడం, గాడ్ ఫాదర్ సినిమా అంచనాలు అందుకోకపోవడం ఫ్యాన్స్‌ని నిరాశపరిచింది.ఆ తరువాత వచ్చిన వాల్తేరు వీరయ్య సినిమా హిట్ అయినప్పటికీ, భోళా శంకర్ నిరాశపరిచింది. ఈ సినిమా తర్వాత దాదాపు ఏడాది పాటు చిరంజీవిని వెండి తెరపై చూడడం సాధ్యం కాలేదు. కొన్నాళ్లుగా విశ్వంభర సినిమాతో బిజీగా ఉన్నారు చిరు. ఈ సినిమా 2026 సమ్మర్‌కు రానుంది.. గ్రాఫిక్స్, కొన్ని రీ-షూట్‌లు కారణంగా రిలీజ్ ఆలస్యం అయింది. ఏదేమైన సమ్మర్‌లో రిలీజ్ చేయడానికి మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. ఇప్పటికే విశ్వంభర షూటింగ్ పూర్తి కాగా, చిన్న ప్యాచ్ వర్క్‌లు మాత్రమే మిగిలి ఉన్నాయి. వాటిని వీలైనంత త్వరగా పూర్తి చేస ప్లాన్ చేస్తున్నారు. ఈ సినిమా మల్లిడి వశిష్ట దర్శకత్వంలో తెరకెక్కుతోంది.మరోవైపు అనీల్ రావిపూడి దర్శకత్వంలో మన శంకర వర ప్రసాద్ చిత్రం చేస్తున్నారు. ఈ సినిమా సంక్రాంతి కానుకగా విడుదల కానుంది.

చిరు -బాబి కాంబినేషన్లో కొత్త చిత్రం 2026 దసరా లేదా దీపావళికి రిలీజ్ చేయడానికి ప్లాన్ చేస్తున్నట్టు తెలుస్తుంది. ఈ సినిమాపై కూడా మంచి అంచనాలు ఉన్నాయి. మరొక ఆసక్తికర విషయం ఏమిటంటే, చిరు.. దసరా దర్శకుడు శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో సినిమా చేయనుండగా, ఈ సినిమాని 2026లో సెట్స్ మీదకు తీసుకెళ్లనున్నారు. ఏదేమైనా 2025లో చిరు నుంచి ఒక్క సినిమా రాకపోయినా 2026లో మాత్రం వడ్డీతో సహా తీర్చేసేందుకు సిద్ధమయ్యారు మెగాస్టార్

